తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 06
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 18-07-2023

**విలేకర్లు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
**9391 544 889** call me



# రుణమాఫీ కోసం రైతుల ఎదురుచూపు

**జయభేరి, హైదరాబాద్ :**

రైతుల పంట రుణాలు మాఫీ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ హామీ నెరవేర్చేందుకు ప్రయత్నాలు మొదలైనట్టుగా ప్రభుత్వవర్గాలు చెప్తున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం.. పంట రుణాలు మాఫీ చేయకపోవడంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. కరోనా సాకుతో ప్రభుత్వం నాలుగున్నరేండ్లుగా రైతుల లోన్లు మాఫీ చేయలేదు. దీంతో లక్షల మంది రైతులు ఎగవేతదారులు(డిఫాల్టర్లు)గా మారారు. బ్యాంకర్లు లోన్లు చెల్లించాలని వారిపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. క్రాప్ లోన్లు మాఫీ చేయకుంటే రైతులంతా కారు పార్టీకి వ్యతిరేకంగా పని చేయడం ఖాయమన్న సర్వే రిపోర్టులు, ఇంటెలిజెన్స్ నివేదికలతో ప్రగతి భవన్ వర్గాలు అలర్ట్‌అయ్యాయి. సెప్టెంబర్ నెలాఖరుకే రైతుల లోన్లు మాఫీ చేయాలని నిర్ణయించినట్టుగా తెలుస్తున్నది. ఇందుకు అవసరమైన నిధులు సమీకరించాలని ఆర్థిక శాఖకు ఆదేశాలిచ్చినట్టుగా ప్రభుత్వవర్గాలు చెప్తున్నాయి.2018 డిసెంబర్ 11 నాటికి ఉన్న పంట రుణాలను వడ్డీతో కలిపి రూ.లక్ష వరకు మాఫీ చేస్తామని బీఆర్ఎస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అసెంబ్లీ వేదికగానూ సీఎం కేసీఆర్ ఇదే విషయం చెప్పారు. నాలుగేండ్లలోనే రైతులను రుణ విముక్తులను చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్తేదీ నాటికి రాష్ట్రంలో 40.66 లక్షల మంది రైతులకు రూ.25,936 కోట్ల (రూ.లక్ష లోపు) రుణం ఉన్నట్టుగా నిర్ధారించారు. ఒక కుటుంబంలో ఒక్కరికే ప్రయోజనం పేరుతో ఇందులో 3.98 లక్షల మందిని అనర్హులుగా ప్రకటించారు. 36.68 లక్షల మందికి చెందిన రూ.19,198.38 కోట్లు మాఫీ చేయాల్సి ఉందని లెక్కగట్టారు. ఇప్పటి వరకు 5.66 లక్షల మందికి చెందిన రూ.1,207 కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రూ.60 వేల వరకు రైతులు తీసుకున్న లోన్లు మాఫీ చేశామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ.. రూ.37 వేల వరకు ఉన్న రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. రుణమాఫీ చేయాల్సిన వారిలో వీరి సంఖ్య 6 శాతం మాత్రమే. మిగతా లోన్లు మాఫీ చేయాల్సి ఉంది. ఈ రైతుల సంఖ్య భారీగా ఉండటంతో మాఫీ చేయకుంటే వారంతా రివర్స్‌అయ్యే ప్రమాదముందని ప్రభుత్వానికి సంకేతాలు అందాయి. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గత ఎన్నికల హామీని నెరవేర్చకుండా మళ్లీ గెలవడం కష్టమని నిర్ధారణకు వచ్చారు. ఈనేపథ్యంలో రుణమాఫీ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.రైతుబంధు, బీమా, ఉచిత కరెంట్ ఇస్తున్నా రుణమాఫీ చేయకపోవడంతో రైతులు సర్కారుపై అసంతృప్తితో ఉన్నారు. ఈ అసంతృప్తి ఇలాగే ఉంటే రైతు కుటుంబాల ఓట్లు దూరమయ్యే ప్రమాదముందని హెచ్చరికలు అందాయి. ఆయా కుటుంబాలకు ఇతర పథకాలు అందుతున్నా పంట రుణాలు వారికి గుదిబండగా మారాయి. కొన్ని చోట్ల రైతుబంధు మొత్తాన్ని బ్యాంకర్లు పాత లోన్ల రీపేమెంట్కింద కట్చేశారు. ఇది కొంప ముంచుతుందనే భయంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆయా బ్యాంక్‌అధికారులతో మాట్లాడి రైతుబంధు మొత్తాన్ని రైతులకు చెల్లించేలా ఒప్పించారు. కొందరు ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు ఇదే విషయాన్ని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే పుట్టి మునిగే ప్రమాదముందని చెప్పారు. సర్వేలు, ఇంటెలిజెన్స్రిపోర్టులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని, ఆర్థికంగా ప్రతిబంధకాలున్నా రుణమాఫీ చేయడం వైపే ప్రభుత్వ పెద్దలు మొగ్గు చూపుతున్నారు. రుణమాఫీకి అవసరమైన రూ.20 వేల కోట్ల వరకు సొమ్ము సమకూర్చాలని ఇప్పటికే ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారని చెప్తున్నారు.

అమెరికాలో ఉద్యోగ వదిలేసి కేసీఆర్ కుమారుడిగా తెలంగాణ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చారు కేటీఆర్. టీఆర్ఎస్ లో యాక్టివ్ గా పని చేస్తూ వచ్చిన ఆయన... 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా సిరిసిల్ల సీటు నుంచి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కల్వకుంట్ల తారకరామరావు.... సింపుల్ గా కేటీఆర్ గా అందరికీ సుపరిచతమే..! 2009 ముందువరకు కూడా... పెద్దగా ఆయన ఎవరో తెలియదు. కేసీఆర్ కుమారుడిగా రాజకీయ రంగం ప్రవేశం చేసినప్పటికీ... గులాబీ పార్టీ వరకు ఓ గుర్తింపు మాత్రమే ఉండేది...! అనూహ్యంగా ప్రత్యక్షంగా రాజకీయాల్లో వచ్చేసిన కేటీఆర్...

2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేశారు. స్వల్ప మెజార్టీ బయటపడ్డారు...! కానీ మలిదశ ఉద్యమం తర్వాత....

సీన్ కంప్లీట్ గా మారిపోయింది. కేటీఆర్ దూకుడు పెంచారు. తనకంటూ సొంత ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నారు. అంచెలంచలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన... పార్టీపై తనదైన ముద్రవేశారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న రథసారథిగా మారిపోయారు. ఇక పార్టీలో చూస్తే ప్రతి నేత కూడా...

'తారకమంత్రం' జపిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్... ఈ ఏడాది జరగబోయే ఎన్నికలకు కూడా సిద్ధం కాబోతున్నారు. కేసీఆర్ దంపతులకు 1976, జూలై 24న జన్మించారు కేటీఆర్. ఆయన విద్యాభ్యాసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు పూణె, అమెరికాలో కొనసాగింది. తండ్రి క్రియాశీలక రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్నప్పటికీ... కేటీఆర్ మాత్రం ఉన్నత చదువులపైనే దృష్టిపెట్టారు. గుంటూరులో ఇంటర్ పూర్తి చేసిన తారకరామరావు...

హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత పూణెలో ఎమ్మెస్సీ చేయటంతో పాటు న్యూయార్క్ లో ఎంబీఏ చదివారు. కొంతకాలం పాటు ఉద్యోగం చేశారు.

# గులాబీలో అంతా తారకమంత్రమే


2 లో


2 లో

## రంగంలోకి సోనియా
### ప్రతిపక్ష సమావేశానికి మమత హాజరు



3 లో

## పొంగిపొర్లుతున్న గ్రేటర్ మ్యాన్ హోల్స్

## మోదీ అంత బలవంతుడైతే 30 పార్టీలను ఎందుకు పిలిచినట్లు?
### కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**జయభేరి, న్యూఢిల్లీ :**

మోదీని ఓడించాలనే ఏకైక లక్ష్యంతోనే విపక్ష పార్టీలన్నీ ఐక్యతా సమావేశాలు జరుపుతున్నాయని బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. విపక్షాలన్నింటి కంటే ఆయన బలమైన వారైతే, విపక్షాలను ఒంటిచేత్తో ఎదుర్కోగలిగే సామర్థ్యం ఆయనకు ఉంటే ఎన్డీయే సమావేశానికి 30 పార్టీలను ఎందుకు పిలిచారని ఖర్గే ప్రశ్నించారు. విపక్షాల ఐక్య కూటమి యత్నాల్లో భాగంగా బెంగళూరులో సోమ, మంగళవారాల్లో నిర్వహిస్తున్న విపక్షాల సమావేశం సందర్భంగా ఖర్గే మీడియాతో మాట్లాడుతూ, ఏ వ్యక్తి కూడా దేశం కంటే గొప్పకాదని అన్నారు.ఎన్డీయే ఏర్పాటు చేస్తున్న సమావేశంపై మాట్లాడుతూ.. ''విపక్షాలన్నీ కలిసినా వాటికంటే ఆయన (మోదీ) బలవంతుడు అయితే, ఆయనొక్కడే విపక్షాలను ఎదుర్కొనే సమర్థుడైతే ఎన్డీయే సమావేశానికి దాదాపు 30 పార్టీలను ఎందుకు పిలిచినట్టు? ఆ పార్టీల పేర్లేమిటో వెల్లడించమనండి. ఆ పార్టీలు ఎన్నికల కమిషన్ ముందు రిజిస్టర్ అయిన పార్టీలేనా? ప్రజలు ఎప్పుడూ మాతోనే ఉన్నారు. విపక్షాల ప్రయత్నాల చూసి బెంబేలెత్తుతున్నందునే తమ బలాన్ని చాటుకునేందుకు ఆయా పార్టీల చీలిక వర్గాలను పోగుచేస్తున్నారు'' అని ఖర్గే నిశితంగా విమర్శించారు.

ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించడంపై ఖర్గే మాట్లాడుతూ, ఇదేదో ఒక వ్యక్తి కోసం తీసుకున్న నిర్ణయం కాదని, ప్రజాస్వామ్యానికి, దేశ రాజ్యాంగానికి బలమైన దెబ్బ పడుతుంటే ఆ రెంటినీ కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఏ వ్యక్తీ దేశం కంటే మిన్నకాదని అన్నారు. బెంగళూరులోని తాజ్ వెస్ట్‌ఎండ్ హోటల్‌లో జరిగే విపక్ష నేతల సమావేశం మల్లికార్జున్ ఖర్గే సోమవారం సాయంత్రం 6 గంటలకు చేసే ప్రసంగంతో ప్రారంభం కానుంది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు 26కు పైగా ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాల్లో పాల్గొనున్నారు.

## రైతులతో రాజకీయం చేయడం మానుకోండి
### కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు


2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# తారకమంత్రమే

**జయభేరి, హైదరాబాద్ :**

మరోవైపు తెలంగాణ రాష్ట్ర సాధన అనే ఏకైక లక్ష్యంతో 2001లో టీఆర్ఎస్ ను ఏర్పాటు చేశారు కేసీఆర్. 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొన్న కేసీఆర్... తెలంగాణ ఇవ్వటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ సర్కార్ నుంచి బయటికి వచ్చారు. ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసి... కరీంనగర్ సీటు నుంచి మరోసారి బరిలో నిలబడ్డారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ ఉపఎన్నిక..... టీఆర్ఎస్ పార్టీకే అతి పెద్ద సవాల్ మారింది. ఈ టైమ్ లోనే అమెరికా నుంచి వచ్చిన తిరిగి వచ్చేసిన కేటీఆర్.... తండ్రి కేసీఆర్ కు మద్దతుగా క్యాంపెయినింగ్ చేశారు. ఫలితంగా పరోక్షంగా రాజకీయాల్లోకి ఎంట్రీ చేశారు. సొంత పార్టీలోని నేతలతో కూడా పరిచయాలు పెరిగాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అవశ్యకత, తండ్రి కేసీఆర్ చేస్తున్న ఉద్యమానికి ఆకర్షితుడైన కేటీఆర్.... అధికారికంగా పార్టీలోకి వచ్చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనటం షురూ చేశారు. ఆ తర్వాత వచ్చిన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసిన తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు కేటీఆర్.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గం నుంచి తొలిసారిగా 2009లో పోటీ చేశారు కేటీఆర్. సమీప ప్రత్యర్థి కేకే మహేందర్ రెడ్డి చేతిలో కేవలం 171 ఓట్ల తేడాతోనే గెలిచారు. అలా అసెంబ్లీ వరకు వచ్చారు కేటీఆర్. ఈ పరిణామం... ఆయన రాజకీయ జీవితంలో కీలక పరిణామం అనే చెప్పొచ్చు. కేసీఆర్ కుమారుడిగా వచ్చిన ఆయన... ఓడిపోతే ప్రజల్లోకి మరోలా సందేశం వెళ్లటంతో పాటు, కేసీఆర్ కు కూడా రాజకీయంగా చాలా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండేదని చెప్పొచ్చు. కట్ చేస్తే.... 14 ఎఫ్ అంశం తెరపైకి రావటం, కేసీఆర్ అమరణ దీక్ష ప్రకటించటంతో మలిదశ ఉద్యమానికి బీజం పడింది. తెలంగాణ అంతా అట్టుడుకుపోయింది. తిరుగులేని శక్తిగా టీఆర్ఎస్ తయారయ్యింది. ఇక కేటీఆర్... పార్టీలో దూకుడు పెంచారు. రాజకీయ ప్రత్యర్థులపై తనదైన శైలిలో మాటలు తుటాలను సంధిస్తూ వచ్చారు. అసెంబ్లీ వేదికగా కూడా అద్భుతమైన ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. అనేక బహిరంగసభల వేదికలతో పాటు.... జేఏసీలు ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొన్నారు. మిలియన్ మార్చ్ తో పాటు రైల్ రోకో, వంటవార్పు వంటి ఉద్యమ కార్యక్రమాల్లో కేటీఆర్ ముందున్నారు. తద్వారా ప్రజలతో పాటు... పార్టీలోని నేతలకు కూడా దగ్గరయ్యారు. కేవలం కేటీఆర్ కుమారుడిగానే కాకుండా... సొంతంగా ఇమేజ్ ను క్రియేట్ చేసుకునే వరకు వచ్చారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో చూస్తే.... దాదాపు నేతలంతా తారకమంత్రాన్నే జపిస్తున్నారు. 2018 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత... పార్టీ పరంగా కేటీఆర్ కు ప్రమోషన్ ఇచ్చారు కేసీఆర్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించారు. ఫలితంగా పార్టీ మొత్తం ఆయన చేతుల్లోకి వచ్చేసినట్లు అయింది. పార్టీ కార్యక్రమాలన్నీ కూడా ఆయనే పర్యవేక్షిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న సభలకు కూడా ముఖ్య అతిథిగా హాజరవుతూనే....నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. మరికొద్దిరోజుల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో.... జిల్లాల పర్యటన చేస్తున్న కేటీఆర్... ఓ దశలో ఎమ్మెల్యేల అభ్యర్థులను ఖరారు చేస్తున్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న చర్చ గట్టిగా నడుస్తోంది.వచ్చే ఎన్నికల్లో కూడా గెలుపుపై ధీమాగా ఉన్నారు కేటీఆర్. 90 సీట్లు మావే అంటూ ప్రతిపక్షాలకు సవాల్ విసురుతున్నారు. ఇక సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధిపై కేటీఆర్ తన ముద్రను వేశారనే చెప్పొచ్చు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు తగ్గేలా చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వపరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్న పేరు కేటీఆర్ కు ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఎదగటంతో పాటు... కేసీఆర్ కుమారుడిగా గుర్తింపు పొందటం, మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే ఆయనే సీఎం అవుతారన్న చర్చ ఉండటం ఆయనకు కలిసొచ్చే అంశాలు అని చెప్పొచ్చు. తన మాస్ క్లాస్ తో ఆకట్టుకోవటం కేటీఆర్ లో కనిపించే ప్రత్యేకత . ట్విట్టర్ లో తెగ యాక్టివ్ గా ఉండే కేటీఆర్... చాలా మందిగా అండగా, భరోసా నిలిచారు. ఎంతో మంది ప్రాణాలను కూడా కాపాడారు. ఇక కేటీఆర్ ను పలు విషయాల్లో పదే పదే ప్రతిపక్షాలు టార్గెట్ చేస్తుంటాయి. కుటుంబ పాలనలో భాగంగానే కేటీఆర్ ఎంట్రీ అని అంటుంటారు. అసలు తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఉన్నాడా అని ప్రశ్నించే పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇవేకాకుండా... రాష్ట్రంలో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసులో కూడా పలువురిని కేటీఆర్ తప్పించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా.... ఇటీవలే వెలుగు చూసిన పేపర్ లీక్ కేసులో కూడా కేటీఆర్ టార్గెట్ గా ప్రతిపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశాయి. ఓ దశలో అంతా ఆయనే నడిపించారన్న చర్చ నడిచింది.





# రంగంలోకి సోనియా

## ప్రతిపక్ష సమావేశానికి మమత హాజరు

**జయభేరి, బెంగళూరు :**

అసలే పోటాపోటీగా అధికార, ప్రతిపక్ష కూటములు సమావేశాలు ఏర్పాటు చేశాయి. ఎవరికి వారుగా తమ బలాన్ని, ఐక్యతను చాటే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూటమిలో ముఖ్య నేత ఎవరైనా హాజరుకాలేదంటే.. కారణమేదైనా సరే ఎన్నో అర్థాలు, అపార్థాలు, ఊహాగానాలు మొదలవుతాయి. సాకులు చూపి సమావేశానికి దుమ్మా కొట్టారని ఎద్దేవా కూడా చేస్తారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితే ప్రతిపక్ష కూటమికి ఎదురైంది.కాంగ్రెస్ పార్టీ బెంగళూరులో ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల ఐక్యవేదిక సమావేశానికి మమత బెనర్జీ హాజరు కాలేనని తెలియజేశారు. కాలికి తగిలిన గాయం కారణంగానే తాను హాజరుకాలేకపోతున్నానని, అయితే తన తరఫున ప్రతినిధిని సమావేశానికి పంపిస్తానని చెప్పారు. ఈసారి సమావేశం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్, మమత బెనర్జీ ఇచ్చిన సమాచారంతో నిరుత్సాహానికి గురైంది. ఆమె గైర్హాజరుపై జరిగే ప్రచారం, పర్యవసానాలను ఊహించింది. ఎలాగైనా సరే మమతను సమావేశానికి రప్పించాలని భావించింది. ఏకంగా సోనియా గాంధీయే రంగంలోకి దిగారు. నేరుగా మమతకు ఫోన్ చేశారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసేందుకు అధికారపక్షం చేస్తున్న కుట్రలు, తాజాగా నేషన లిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో చోటు చేసుకున్న పరిణామాలు ఉదహరిస్తూ వీలైనంత వరకు హాజరుకావడానికే ప్రయత్నించాలని కోరారు. ఈసారి సమావేశానికి తాను కూడా హాజరవుతానని చెప్పినట్టు తెలిసింది. సోనియా గాంధీయే స్వయంగా ఫోన్ చేసినందున మమత బెనర్జీ కూడా మనసు మార్చుకున్నారని సమాచారం.బెంగళూరులో జరిగే విపక్షాల సమావేశంలో ఈసారి మొత్తం 24 పార్టీలు పాల్గొంటున్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. జూన్‌లో బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పాట్నాలో ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల తొలి సమావేశానికి 15 పార్టీల నేతలు మాత్రమే హాజరయ్యారు. కాంగ్రెస్ తరఫున ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్య నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈసారి కాంగ్రెస్ పార్టీయే సమావేశాన్ని నిర్వహిస్తున్నందున ఈ ఇద్దరు నేతలతో పాటు సోనియా గాంధీ కూడా హాజరవుతారని తెలుస్తోంది. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పాల్గొననుంది. అయితే ఢిల్లీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ విషయంలో ఆప్, కాంగ్రెస్ పార్టీల మధ్య వాగ్వాదం నెలకొంది. ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఆమోదించకుండా అడ్డుకోవాలంటే కాంగ్రెస్ వ్యతిరేకించాలని ఆమ్ ఆద్మీ డిమాండ్ చేస్తోంది. దీనిపై ప్రతిపక్షాల్లో ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు.బెంగళూరు సమావేశంలో ప్రతిపక్షాలకు సంబంధించి ఉమ్మడి ఎజెండాపై చర్చించనున్నారు. దీంతోపాటు మూడు కార్యవర్గాల ఏర్పాటుపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య పొత్తుకు సంబంధించిన పూర్తి రూపురేఖలను సిద్ధం చేయడమే కార్యవర్గం పని. ఎన్నికల్లో పోటీ చేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులపై ఎవరిని నిలబెట్టాలి... గెలుపు కోసం ఎలాంటి వ్యూహం అనుసరించాలనేది కార్యవర్గం నిర్ణయిస్తుంది. దేశవ్యాప్తంగా 450 నియోజకవర్గాల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలన్నీ కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని సమావేశంలోనే నిర్ణయించుకున్నాయి. పైకి ఒక వేదికపై చేతులు కలిపి ఐక్యతను చాటే ప్రయత్నం చేస్తున్న ఈ పార్టీలు, వివిధ రాష్ట్రాల్లో రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నాయి. పైగా ఉమ్మడి అభ్యర్థి అనేసరికి ఆయా పార్టీల్లో టికెట్ ఆశించే అభ్యర్థుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. వారిలో సొంత బలం ఉన్న నేతలు తిరుగుబాటు అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీలో దిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఆయా పార్టీలు అసంతృప్త నేతలను బుజ్జగించినా.. వారు ఎన్నికల్లో సహకరించే అవకాశాలు తగ్గిపోతాయి. ఈ పరిస్థితులను డీల్ చేయడం కోసమే ప్రతిపక్షాలు కార్యవర్గాలను రూపొందించుకోవాలని భావిస్తున్నాయి.

# రైతులతో రాజకీయం చేయడం మానుకోండి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**జయభేరి, కోరుట్ల:**



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు...సోమవారం పట్టణంలోని తన స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ లోని రైతాంగానికి అందించే ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పేరుతో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పి మిగతా విద్యుత్తును పక్కదారి మళ్లించి వేలాది కోట్ల రూపాయల దుర్వినియోగానికి అవినీతి కుంభకోణానికి పాల్పడుతున్నారని రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో సన్న చిన్నకర రైతులే ఎక్కువ మంది ఉన్నారని 90% రైతులు మూడు నుంచి నాలుగు ఎకరాలు భూమి ఉన్నారని కావున 8 గంటల విద్యుత్ సరిపోతుందని మిగతా 16 గంటల విద్యుత్ లో కుంభకోణం జరుగుతున్నదని రేవంత్ రెడ్డి చెప్పారని కానీ రేవంత్ రెడ్డి వాఖ్యాన్ని వక్రీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇవ్వద్దంటుందని తాము మాత్రం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్స్ ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉచిత విద్యుత్ రైతులకు అందిస్తుందని నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని అన్నారు. 16 గంటల విద్యుత్ కుంభకోణంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.. ఇప్పటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇవ్వలేదని 2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సొంత జాగాలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇచ్చారో ఒక పేరైనా చెప్పగలరా కేటీఆర్ కనీసం ఒక్కటంటే ఒక్క ఇంటికి కూడా మీరు ఐదు లక్షల రూపాయలు ఇవ్వలేదని అన్నారు. అలాగే ఎన్నికల హామీలు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదని అన్నారు.. కోరుట నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినటువంటి నిజాం చెక్కర కర్మాగారాన్ని పూర్తిగా మూసివేయించిన ఘనత మీద అని ఇప్పటివరకు ఆ ఫ్యాక్టరీని ఎందుకు తెరిపించలేదని బహిరంగంగా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా కేటీఆర్ అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని ముఖ్యంగా తెలంగాణ రైతాంగాన్ని అన్ని విధాల అష్టకష్టల పాలు చేస్తున్నారని రైతులు పండించిన ధాన్యం సేకరణ సమయంలో రైస్ మిల్లర్లు క్వింటాలకు 8 కిలోల ధాన్యాన్ని కోత విధించారని ఆరోజు దాన్ని ఎందుకు అడ్డుకోలేరని ఈ రోజైనా తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని ధాన్యం విషయంలో 8 కిలోల కోత ఎందుకు విధించాలని ఏ రైస్ మిల్లర్ పై చర్య తీసుకున్నారో బహిరంగంగా చెప్పగలరా కేటీఆర్ అని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బషీర్బాగ్ కాల్పుల సంఘటనలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో మీ తండ్రి కెసిఆర్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వంలో భాగంగా ఉండి ఆ కాల్పుల సంఘటన జరుగుతుందని తెలిసి ఉండి కూడా ఎందుకు అడ్డుకోలేదని పైగా అప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తారక రామారావు పేరును నీకు తారక రామారావు అని పెట్టుకున్నారని ఆంధ్ర నాయకుల పట్ల ఇంతటి స్వామి భక్తి ఉన్న వ్యక్తి ఇప్పుడున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎవరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయిని ఎవరు వ్యాపార భాగస్వాములు అనేది తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి తెలుసు అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం త్వరలోనే గద్దె దిగుతుందని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ప్రజలు సరైన తీర్పు ఇస్తారని జవ్వాడి కృష్ణారావు అన్నారు ..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న,కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, దాసరి నవీన్, కంబ సురేష్ ,ఇర్షాద్ అలీ, యాదగిరి ఇద్దయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డి కి కమలం నేతలు ఫీస్ట్ ఝులాక్

**జయభేరి, హైదరాబాద్ :**

టిఫిన్ బైఠక్ సమావేశాలను కమలం పార్టీ నేతలు లైట్ తీసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆదివారం టిఫిన్ బైఠక్ సమావేశాలను బీజేపీ ఏర్పాటు చేసింది. 119కి గాను.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యనేతలు పాల్గొంటారని బీజేపీ ప్రకటించింది. కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా బీజేపీ టిఫిన్ బైఠక్ సమావేశాల హడావుడి కన్పించలేదు. అక్కడక్కడా ఆదివారం నామమాత్రంగా కార్యక్రమాలను పార్టీ నేతలు నిర్వహించారు. కిషన్ రెడ్డి అధ్యక్షుడైన తర్వాత జరిగిన మొదటి సమావేశాన్నే కమలం పార్టీ నేతలు లైట్ తీసుకోవడం గమనార్హం. నాయకుల తీరుపై కమలం పార్టీలో చర్చ జరుగుతోంది. అధ్యక్షుడి మార్పు తర్వాత కూడా కమలం పార్టీ నేతల్లో మార్పు కన్పించలేదు.

# కేసీఆర్ అసలు నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు?

## మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

**జయభేరి, జగిత్యాల :**

మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇటీవలి కాలంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబును జత చేస్తూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన జీవన్‌రెడ్డి.. కేటీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు. "నీ పోచారం శ్రీనివాసరెడ్డి చంద్రబాబు పంచన లేదా? నీ దయాకర్ రావు చంద్రబాబు పంచన లేదా? నీ తలసాని శ్రీనివాస్ యాదవ్ చంద్రబాబు పంచన లేదా?గంగుల కమలాకర్ ది ముందు టీడీపీ కాదా? బాబూ కేసీఆర్ అసలు నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు? రేవంత్ రెడ్డి గురించి తెలుసుకుని మాట్లాడండి. చంద్రబాబు దయా దక్షిణ్యాలతోనే బీఆర్ఎస్ నేతలకు రాజకీయ భిక్ష. నీ మంత్రి వర్గం మొత్తం టీడీపీలోనే పుట్టింది. రాహుల్‌కు నీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాదు. నువ్వా రాహుల్ గాంధీ గురించి మాట్లాడేది..? మేము ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు నీ బతుకు దెరువు ఏంది కేటీఆర్? కాంగ్రెస్ ఆందోళనతోనే మూడు రోజులుగా 24 గంటలు ఇస్తున్నారు. ఆ సోయి మొన్నటిదాకా ఎందుకు లేదు కేటీఆర్?" అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.



# విద్యార్థులలో మనోస్థైర్యం పెంపొందించాలి




**జయభేరి, హైదరాబాద్ :**

విద్యార్థులలో సామాజికభావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. సోమవారం నాడు తన కార్యాలయంలో జరిగిన విద్యా శాఖ పని తీరును సమీక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విశ్వాసం, మానసిక, భావోద్వేగ శ్రేయస్సు, సామాజిక నైపుణ్యాలు దెబ్బతినకుండా వారిలో మనోస్థైర్యం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాకు ఒక పాఠశాల చొప్పున 6,7 వ తరగతి విద్యార్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల్లో ప్రతికూల పరిస్థితులను, ఇబ్బందులను తొలగించి భవిష్యత్ పట్ల ఆశావాద దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇద్దరేసి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. మొదటి దశలో 8 జిల్లాలోని 24 మోడల్ స్కూళ్లను ఎంపిక చేసి అందులో ఇంటర్ మొదటి సంవత్సరం చదివే 2500 మంది విద్యార్థులను వ్యాపార ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో మెరుగైన 1500 ఆవిష్కరణలను ప్రోత్సహించి ఒక్కో ఆవిష్కరణ కు రెండు వేల రూపాయలను అందజేసి ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. వీరితో ప్రత్యేక ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేసి, వీరిని భవిష్యత్ లో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు.

# పసుపు వద్దు.. పత్తి ముద్దు

**జయభేరి, వరంగల్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పసుపు సాగు ఏటికేడు పడిపోతోంది. ఏడు నుంచి తొమ్మిది నెలల పాటు సాగయ్యే పంట కోసం ఎంత కష్టపడినా మార్కెట్‌లో సరైన ధర దక్కకపోవడంతో పాటు విత్తుకునే టైంలో వర్షాలు పడి దిగుబడిపై ఎఫెక్ట్‌పై పడుతోంది. దీంతో రైతులు పసుపు సాగును తగ్గిస్తున్నారు. కొంతకాలంగా మిర్చి, పత్తికి రికార్డు ధరలు నమోదు అవుతుండడంతో వాటిని సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా పసుపు సాగు 90 శాతం వరకు తగ్గిపోగా అంతే మొత్తంలో మిర్చి, పత్తి, మక్కజొన్న విస్తీర్ణం పెరుగుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లా నేలలు పసుపు, మిరప, పత్తికి అనుకూలంగా ఉంటాయి. గతంలో పసుపు పంటకు డిమాండ్ ఉండడంతో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేవారు. కానీ ఏటికేడు పెట్టుబడి పెరగడం, ఆశించినంత దిగుబడి, ఆదాయం రాకపోవడంతో గడిచిన ఐదేండ్లలో పసుపు విస్తీర్ణం బారీగా తగ్గిపోయింది. పసుపు విత్తడం నుంచి మొదలుకొని పురుగు మందులు, దున్నడం, కలుపు తీయడం, ఉడకబెట్టడం, ఆరబెట్టడం ఇలా అన్నీ కలిపి ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. సాధారణంగా ఎకరానికి 16 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉన్నా వాతావరణ పరిస్థితులు, వేరు, దుంపకుళ్లు, ఆకుమచ్చ పురుగు వంటి తెగుళ్ల కారణంగా దిగుబడి 8 నుంచి 10 క్వింటాళ్లలోపే ఉంటోంది. దీనికి తోడు క్వింటాల్‌కు రూ. 4 వేల నుంచి 5 వేల మధ్యే రైటు పలుకుతుండడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదు. దీంతో పసుపు విస్తీర్ణం తగ్గుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కేసముద్రం, మరిపెడ, మహబూబాబాద్, నర్సంపేట, పరకాల, తదితర ప్రాంతాల్లో ప్రతి ఏటా సుమారు 60 వేల ఎకరాల్లో పసుపు సాగయ్యేది. కానీ గత ఐదేండ్లతో పోలిస్తే ప్రస్తుతం 90 శాతం విస్తీర్ణం తగ్గిపోయింది. వరంగల్ జిల్లాలో 2019లో సుమారు 12,300 ఎకరాల్లో పసుపు సాగు జరుగగా గతేడాది 2,669 ఎకరాలకే పరిమితం అయింది. ఇక ఈ సారి 2,500లోపే ఉంటుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు. ఇక హనుమకొండ జిల్లాలో 2019లో 5,538 ఎకరాల్లో పసుపు సాగు జరుగగా, నిరుడు 655 ఎకరాల్లోనే సాగైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకే పసుపు కొమ్ము విత్తుకోవాల్సి ఉన్నా వాతావరణం అనుకూలించకపోవడంతో రైతులు దాని జోలికి పోవడం లేదు. దీంతో ఈ సారి పసుపు సాగు





ఇంకా తగ్గే అవకాశం ఉందని ఆఫీసర్లు అంటున్నారు. సాధారణంగా పసుపును మే చివరి వారం నుంచి జూన్ మధ్య వరకు వేస్తుంటారు. జూన్ దాటితే దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుంది. కానీ ఈ సారి వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటివరకు పసుపు సాగుకు అనుకూలమైన పరిస్థితులు కనిపించడం లేదు. ఫలితంగా ఈ సారి పసుపు సాగు మరింత తగ్గుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మిర్చి, పత్తి వైపు చూస్తున్నారు. గడిచిన మూడేండ్ల నుంచి మిర్చికి మంచి డిమాండ్ ఉండడం సింగిల్ పట్టీ, యూఎస్ 341 వంటి కొన్ని రకాలు రూ.80 వేల వరకు పలకడంతో మిరప తోటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. దీంతో పాటు పత్తి, మక్కజొన్న వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు.ఉన్న ఎకరంన్నర భూమిలో ఇది వరకు పసుపు సాగు చేసే వాళ్లం. కానీ పంటకు సరైన ధర లేకపోవడం, పెట్టుబడి, కూలీల ఖర్చే ఎక్కువ అవుతుండడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పత్తికి గిట్టుబాటు మంచిగ ఉండడంతో నాలుగైదు ఏండ్ల నుంచి పత్తి సాగు చేస్తున్నాం.

# పొంగిపొర్లుతున్న గ్రేటర్ మ్యాన్ హోల్స్



**జయభేరి, హైదరాబాద్ :**

గ్రేటర్ లో మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. వర్షాలు అంతగా పడకపోయినా కూడా మ్యాన్ హోల్స్ పొంగుతున్నాయి. మెయిన్ రోడ్లపై నుంచి కాలనీలు, బస్తీలు రోడ్ల దాకా ఇదే పరిస్థితి ఉంది. కొన్ని జంక్షన్ల వద్ద సిగ్నల్ పడినప్పుడు బైక్ లను ఆపి కాలు కింద పెడదామన్నా పెట్టలేకుండా వరద నిలిచి ఉంటోంది. నానల్ నగర్ లాంటి జంక్షన్ వద్ద తరచూ మ్యాన్ హోల్స్ పొంగి రోడ్డుపై మురుగంతా పారుతుండడంతో వెహికల్స్ నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సీవరేజ్ వాటర్ లీకేజీ కారణంగా ట్రాఫిక్ స్లో అవుతోందని కొన్ని ఏరియాల్లో ట్రాఫిక్ పోలీసులు బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఇంకొన్నిచోట్ల కార్లు స్పీడ్ గా వెళ్తుండగా బైక్ లపై వెళ్తున్న వారిపై మురుగు పడుతోంది. సిటీలో దశాబ్దాల కిందట నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ కావడంతో పైప్ లైన్లు ప్రస్తుత కెపాసిటీని తట్టుకోలేకపోతుండడమే మ్యాన్ హోల్స్ పొంగిపొర్లేందుకు కారణమంటూ ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు. ప్రతి ఏటా కొన్ని ప్రాంతాల్లో పనులు చేసి ఉంటే ఇలాంటి సమస్యలు వచ్చేవి కాదని పేర్కొంటున్నారు. దీనిపై వాటర్ బోర్డు దృష్టిపెట్టకపోవడంతోనే సిటీలో మురుగు పారే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం వస్తున్న ఫిర్యాదుల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో వే ఎక్కువగా ఉంటున్నా స్పందించడం లేదు. డ్రైనేజీ పైప్ లైన్ల రిపేర్లు, మెయింటెనెన్స్‌రుతో ప్రతినెల రూ. కోట్లలో వాటర్ బోర్డు ఖర్చు చేస్తోంది. అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. వర్షపు నీటితో మ్యాన్ హోల్స్నిండిపోయి తరచూ పొంగడం కామన్ అనే విధంగా అధికారుల తీరు ఉంటోందని జనం మండిపడుతున్నారు. ఈ ఏడాది సమ్మర్లోనే చర్యలు తీసుకుని ఉంటే వానాకాలంలో ఇబ్బందులు తప్పేవని, ప్రస్తుతం భారీ వర్షాలు పడితే మ్యాన్ హోల్స్ పొంగి దారుణ పరిస్థితులు నెలకొంటాయని జనం భయాందోళనకు గురవుతున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిటీలో డ్రైనేజీ సిస్టం లేదని.. అవసరమైన ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా వెంటనే పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. వాటర్ బోర్డు పరిధిలో 200కు పైగా ప్రాంతాల నుంచి రెగ్యులర్ గా అధికారులకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఒక్కోచోట 10 నుంచి 15 రోజులుగా మ్యాన్హోల్స్ పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీహెచ్ఈఎల్, సోమాజిగూడ, నానల్నగర్, మాసబ్ ట్యాంక్, లక్డీకపూల్, టోలిచౌకి, అల్వాల్, లంగర్ హౌస్, చాంద్రాయణగుట్ట, ఆర్కేపురం, ఉప్పల్, మౌలాలితదితర ప్రాంతాల్లో ఎక్కువగా మ్యాన్ హోల్స్పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై రోజుల తరబడి మురుగు పారుతుండగా వాటర్ బోర్డు ట్విట్టర్, గ్రీవెన్స్ సెల్ కి జనం ఫిర్యాదులు చేస్తున్నారు. మరోసారి ఇబ్బందులు లేకుండా ఉండేలా పకడ్బందీగా పనులు చేయకపోవడంతో తరచూ సమస్య ఏర్పడుతోందని మండిపడుతున్నారు. వానలు పడనప్పుడే సిటీలో పరిస్థితి ఇలా ఉంటే, ఇక వర్షాలు పడితే మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతుంటాయి. వరద మురుగునీటిలో కలిసిపోతుంది. రోడ్లపై వెళ్లే జనం ఇబ్బందులు ఎదుర్కొంటారు. కొన్నిచోట్ల నిత్యం సమస్య ఉంటుండగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో జంక్షన్ల వద్ద పోలీసులు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. నానల్ నగర్ జంక్షన్ వద్ద మ్యాన్ హోల్స్ ఓవర్ ఫ్లో అవుతుంది. ఈ మధ్య నెలరోజుల్లో మూడుసార్లు ఇదే సమస్య తలెత్తింది. దీంతో అక్కడ ట్రాఫిక్ స్లోగా సాగుతుంది. బీహెచ్ఈఎల్ వద్ద కూడా వానలు కురిసినప్పుడు నిలిచిన మురుగు నీరు రోడ్లపై పారింది . ఇలా అనేక ప్రాంతాల్లో ఇదే సమస్య ఏర్పడుతోందని స్థానిక జనం వాపోతున్నారు.



# ఆగస్టు 9 నుంచి ఇంజనీరింగ్ రెండో దశ కౌన్సెలింగ్

## ఇంకా భర్తీ కాకుండా మిగిలిన 12,001 సీట్లు

## సివిల్, మెకానికల్ విభాగాలపై విద్యార్థులు అనాసక్తి

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కోర్సుల్లో సుమారు 12 వేల సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ విభాగాల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి దశ సీట్ల కేటాయింపు ఆదివారం చేశారు. కన్వీనర్ కోటాలో మొత్తం 82,666 ఇంజనీరింగ్ సీట్లు ఉండగా, ప్రస్తుతం ఇందులో 70,665 సీట్లను కేటాయించారు. ఇంకా 12,001 సీట్లు భర్తీ కాకుండా మిగిలాయి. మొత్తం సీట్లలో 85.48 శాతం భర్తీ అయ్యాయి. 75,708 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 70,665 మందికి సీట్లు కేటాయించారు. ప్రభుత్వ యూనివర్సిటీ కాలేజీల్లో 85.12 శాతం, ప్రైవేట్ యూనివర్సిటీల్లో 75.08 శాతం, ప్రైవేట్ కాలేజీల్లో 85.71 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. 5,576 మంది విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 22లోపు ఫీజు చెల్లించి, ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఇప్పటికే దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో చేరినట్టేయితే ఆ సీటును వదులుకుంటున్నట్టు అండర్‌టేకింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్న ఇంజనీరింగ్ కోర్సులకే విద్యార్థులు మొగ్గు చూపారు. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులనే ఎక్కువగా కోరుకున్నారు. మెకానికల్, సివిల్ వంటి కోర్సుల్లో చేరడానికి ముందుకు రావడం లేదు. అలాగే బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, మైనింగ్ ఇంజనీరింగ్, ప్లానింగ్ వంటి కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. 28 సీట్లు ఉన్న ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్, 21 సీట్లు ఉన్న ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. రెండో దశ కౌన్సెలింగ్ ఆగస్టు 9 నుంచి నిర్వహించనున్నారు.

# ఆందోళనలకు సిద్ధంగా ఉండాలి




### టి యు డబ్ల్యు జె (ఐ జె యు) మేడ్చల్ జిల్లా కార్యవర్గం నిర్ణయం

**జయభేరి, హైదరాబాద్ :**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఎప్పుడు ముందుంటుందని సంఘం రాష్ట్ర కోశాధికారి కొలను మహిపాల్ రెడ్డి అన్నారు. టి యు డబ్ల్యు జే(ఐ జే యు )మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన సోమవారం కూకట్ పల్లి లో కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. జిల్లా లో ఇళ్ల స్థలాలు, యూనియన్ బలోపేతం పై దృషి సారించాలన్నారు. ఇందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యాల విషయం లో జాగ్రత్త గా ఉండాలన్నారు. కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో రాయితీ తీసుకునట్లుగా జిల్లా లోని ఇతర ప్రాంతాలలో కూడా అస్పత్రి వర్గాలతో చర్చించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లా జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న ఘనత మన సంఘానిదేనన్నారు. ఇప్పటి కే జిల్లా లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ తో కూడిన విద్య కోసం జిల్లా విద్యాధికారి తో చర్చించడం జరిగిందని తెలిపారు. సంఘం పటిష్టం కోసం ఈ నెల లో నియోజకవర్గ సమావేశాలను నిర్వహించాలని కోరారు. ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే లతో వెంటనే నియోజకవర్గం కమిటీ లు చొరవ చూపాలని తెలిపారు. ఇప్పటికే జిల్లా లోని ఎమ్మెల్యే లతో మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్ర మాఫిసిల్ కమిటీ సభ్యులు మామిడాల రవీందర్ మాట్లాడుతూ ఐక్యత తో పోరాటాలు చేయడం ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. జిల్లా లో ఎమ్మెల్యేలందరిని కలిసి ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారమార్గాలను చూడాలన్నారు. సమావేశం లో జిల్లా కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

**కమిటీల నియామకం**

ఈ సందర్భంగా ఐదుగురు సభ్యులతో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అడహాక్ కమిటీ నియమించారు. ఇందులో దామోదర్ రెడ్డి (కూకట్ పల్లి ) లక్ష్మణ్ (కుత్బుల్లాపూర్ ), హరీష్ (ఉప్పల్ ) పవన్ (మల్కాజగిరి), రాజేష్ (మేడ్చల్ ) లు నియమితులయ్యారు. అదేవిధంగా జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ గా తొట్ల పరమేష్, దాడుల నిరోధక కమిటీ కన్వీనర్ గా గుంటూరు శేఖర్ (కుత్బుల్లాపూర్ ), మాఫిసిల్ కమిటీ కన్వినర్ గా కృష్ణ (జిల్లా స్టాఫ్పార్ ), ఆరోగ్య కమిటీ కన్వీనర్ గా విజయ్ (కాప్రా ), కో కన్వీనర్ గా చంద్ర మౌళి ( ఉప్పల్ ) లు నియమితులైనట్లు ప్రకటించారు.



# రాజన్న చిల్లర నాణేల సమస్యకు పరిష్కారం

**జయభేరి, కరీంనగర్ :**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనానికి.. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రతిరోజు అర్చక స్వాములు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆ సమయంలో స్వామివారికి మొక్కులరూపంలో బంగారం, వెండి వెండితోపాటు డబ్బులను హుండీ స్వామివారికి సమర్పిస్తారు. గత కొన్ని నెలలుగా హుండీ ఆదాయం లెక్కించిన సమయంలో బ్యాంకర్లు నోట్లను తీసుకోగా చిల్లరను తీసుకోకపోవడంతో కుప్పలు, తేప్పలుగా నాణేలు పేరుకుపోయాయి. దీంతో గత కొన్ని నెలలుగా ఆలయ అధికారులు లాకర్ లో నాణేలతో కూడిన సంచులను భద్రపరిచారు.గత కొన్ని నెలలుగా చిల్లర నాణేలు ఏ బ్యాంక్ అధికారులు తీసుకోకపోవడంతో ఆలయ ఉన్నతాధికారులకు సమస్యగా మారింది. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆలయ అధికారులు నాణేలను తీసుకోవాలని బ్యాంకు అధికారులతో మాట్లాడడంతో వారు తీసుకునేందుకు అంగీకరించారని.. ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. దీంతో రాజన్న చిల్లర నాణేలను ఆలయ ఓపెన్ స్లాబ్ లో రెండు రోజులపాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ అధికారులు సిబ్బంది లెక్కించగా మొదటి రోజు 41లక్షల 40వేల రూపాయలు రాగా.. రెండవ రోజు 40లక్షల 12వేల 500 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ మొత్తాన్ని యూనియన్ బ్యాంక్ కు అందించడంతో చిల్లర నాణేల సమస్య తీరిపోయింది.యూనియన్ బ్యాంక్ అధికారులు 4 తూకం కేంద్రాలను ఏర్పాటు చేసి.. నాణేలను తూకం వేసి పాలిథిన్ కవర్లలో నింపుపారు. ఒక్కో సంచిలో రూ.2వేల 200 నింపి సీజ్ చేస్తున్నారు. రెండు రోజుల్లో మొత్తం 82లక్షల 12వేల 500 రూపాయలు బ్యాంక్ అధికారులకు అప్పగించారు. స్వామివారి హుండీ లెక్కింపులో పాల్గొన్న సేవాసమితి సభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ ఉన్నతాధికారులు అందజేశారు. సీసీ కెమెరాలు పోలీస్ ప్రతిష్ట భద్రత నడుము ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించినట్లు వెల్లడించారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



# జాతి వివక్షత పై పోరాడిన నల్ల సూరీడు నెల్సన్ మండేలా

### 21వ శతాబ్దపు విముక్తి ఉద్యమ వీరుడు
### భారతరత్న పొందిన విదేశీయుడు నెల్సన్ మండేలా
### నేడు ఆయన జయంతి

నెల్సన్ మండేలా..! ఓ స్వాప్నికుడు...శాంతి కాముకుడు...విశ్వ శాంతికి సంకేతం... పీడనకు, దోపిడీకి, భయానికి తావులేని సమాజం కావాలనేది ఆయన కల. దక్షిణాఫ్రికా విమోచనోద్యమానికి జీవం. మనిషిని పశువుగానో, పనిముట్టుగానో చూడటంపై నిప్పులు చెరిగిన పోరాట యోధుడు. జాతి వివక్ష, దోపిడీ, బానిసత్వంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన ధిక్కార పతాకం. దక్షిణాఫ్రికాలో దశాబ్దాలుగా కొనసాగిన వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించి 27 ఏండ్లు జైల్లో నిర్బంధించబడిన వాడు. జాత్యహంకార శ్వేత జాతి ప్రభుత్వం పాటిస్తున్న వివక్షను నిరసిస్తూ ఉద్యమించి నల్ల జాతీయులకు విముక్తి కల్పించిన వీరుడు " నెల్సన్ మండేలా ". అందుకే ప్రపంచంలో ప్రజలను విముక్తి చేయటం కోసం పోరాడిన అతికొద్ది మందిలో ఒకరిగా కీర్తి పొందారు. భౌతికంగా ప్రపంచానికి దూరమైనప్పటికీ, మానవాళి ఉన్నంత కాలం, వివక్ష, అణిచివేత ఉన్నంతకాలం నెల్సన్ మండేలా బతికే ఉంటాడు. సమాజ పరిణామ క్రమంలో బానిసత్వంపై తిరుగుబాటు చేసిన మొదటి తరానికి చెందిన స్పార్టకస్, ఏసుక్రీస్తు పేర్లు ఎలాగైతే అజరామరంగా చలామణిలో ఉంటున్నాయో, విముక్తి ఉద్యమాలు జరిగే చోట, దోపిడి, అణిచివేతలు జరిగే చోట వీరి పేరు ఎలా ప్రతిధ్వనిస్తున్నాయో...అలాగే 21వ శతాబ్దపు విముక్తి ఉద్యమ వీరుడిగా నెల్సన్ మండేలా పేరు కూడా ప్రతి ధ్వనిస్తూనే ఉంటుంది. అణిచివేతలో మగ్గిపోయి మసిబారిన బొమ్మల్లా ఉన్నవారి కోసం జీవితకాలం ఉద్యమాన్ని కొనసాగించటమే కాదు, తరతరాలుగా తలలు వంచుకొని బ్రతికిన వారిని బ్యాలెట్ ( ఓటుహక్కు ) వరకూ తీసుకెళ్లి వారిని జీవమున్న " మనుషులుగా " నిటారుగా నిలబెట్టెందుకు నేలను చీల్చుకుంటూ ఎగిసిపడిన స్వేచ్ఛా పతాక నెల్సన్ మండేలా. అనేక దశాబ్దాల పాటు కొనసాగిన ఉద్యమం ఫలితంగా 1994 ఏప్రిల్ 26వ తేదీన ఉదయాన్నే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడిన ఒక ఆఫ్రికన్ యువకుడు తనను పలకరించిన ఓ ఇంగ్లీష్ పత్రిక విలేకరితో " ఇప్పుడు నేను మనిషి " అన్న మాట వెనుక వందల వేల మంది ఆత్మార్పణ ఉంది. త్యాగం ఉంది. వారి రక్తం ఉంది. పోరాట యోధుల చిత్ర హింసలున్నాయి. అందుకే దక్షిణాఫ్రికాకు నెల్సన్ మండేలా మొదటి నల్లజాతి అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పుడు " నేల మీద నడిచే దేవ దూత " అంటూ కొనియాడారు. దక్షిణాఫ్రికా శాంతియుత పరిణామానికి ఎంతగానో పొగడ్తలు, ప్రసంసలు లభించాయి. దక్షిణాఫ్రికా జాతిపితగా, ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడిగా ప్రజల ఆదరణ పొందాడు. ఆఫ్రికా జాతి విముక్తి నేతగా పేరొందాడు. నెల్సన్ మండేలా జ్ఞాపకార్థం వివిధ నగరాల్లో మండేలా విగ్రహాలు ప్రతిష్టితమయ్యాయి. 1993లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నాడు. జాతి వివక్ష నిర్మూలన కోసం మండేలా జరిపిన పోరాటానికి గుర్తుగా ఆయన పుట్టినరోజు జూలై 18 " మండేలా డే " గా ఐరాస జనరల్ అసెంబ్లీ 2009 నవంబర్ లో ప్రకటించింది. 1990లో భారత అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ప్రకటించింది. బ్రతికుండగానే ఇలాంటి గౌరవం, పురస్కారాలు అందుకున్న నెల్సన్ మండేలా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు. అయితే ప్రపంచ శాంతి అనేది ఒక నినాదంగానే ఉందనేది గుర్తించాలి. ఈ మధ్యకాలంలో అమెరికాలో చోటుచేసుకున్న జాత్యహంకారం ఘటనలు కావచ్చు, మన దేశంలో ఇలాంటి ఘటనలోనే తండ్రీకొడుకులు హతమైన ఘటన కావచ్చు ఇలాంటి మరెన్నో వివక్ష, అణిచివేత దోరణులకు అద్దం పడుతున్నాయి. ఈ తరుణంలో జాతి విముక్తి కోసం, నల్లజాతీయుల యోధుడు నెల్సన్ మండేలా స్ఫూర్తిని పునికిపుచ్చుకోవాలి. జులై 18 "మండేలా డే" (నెల్సన్ మండేలా పుట్టిన రోజు ) సందర్భంగా నెల్సన్ మండేలాను స్మరించుకుందాం..




# వందేభారత్ రైలులో మంటలు ప్రయాణికులు సురక్షితం

**జయభేరి, భోపాల్ :**

వందేభారత్ రైలుకు పెనుప్రమాదం తప్పింది. భోపాల్ నుంచి ఢిల్లీకి వెళుతున్న వందేభారత్ రైలులో మంటలు చెలరేగిన ఘటన సోమవారం ఉదయం మధ్య ప్రదేశ్ లోని కుర్వాయి కేతోరా స్టేషన్ వద్ద జరిగింది.

రాణికమలాపతి స్టేషన్ నుంచి ప్రయాణం మొదలైన తర్వాత కుర్వాయి కేతోరా స్టేషన్ వద్ద రైలులోని బ్యాటరీ బాక్స్ దగ్గరనుంచి మంటలు వ్యాపించాయి. మంటలను గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే లోకోపైలట్కు సమాచారం అందించారు. దీంతో రైలును అక్కడే ఆపేశారు. రైలులో మంటలు చెలరేగడంతో ప్రయాణీకులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక దళం అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు..

# పురాతన ఆలయాల పునరుద్ధరణకు టీటీడీ

**జయభేరి, తిరుమల :**

తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల సహకారంతో ఆంధ్రప్రదేశ్ లోని ఆరు పురాతన ఆలయాలు పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోనున్నాయి. ప్రపంచంలోనే అత్యంత ధనిక హిందూ దేవాలయాల ట్రస్ట్‌గా గుర్తింపు పొందిన టీటీడీ తన శ్రీవాణి ట్రస్టుకు వందల కోట్ల రూపాయల విరాళాలు అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆలయాల నిర్మాణాలను చేపట్టేందుకు భక్తుల నుంచి విరాళాలు సేకరించడంతోపాటు పురాతన ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో టీటీడీ "శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణం" (శ్రీవాణి) ట్రస్టును కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించింది. అనంతపురం జిల్లా రాయదుర్గంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.2.65 కోట్లు, వైఎస్ఆర్ జిల్లా రంగసముద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.1.5 కోట్లు, నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం రూ.1.85 కోట్లు, నంద్యాల జిల్లా సంజామల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం రూ.2.21 కోట్లు, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం రూ.2.4 కోట్లు, శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయం రూ. కాకినాడ పట్టణానికి కోటి రూపాయలను నిధులను కేటాయించింది. శ్రీవాణి ట్రస్ట్ ప్రారంభమైనప్పటి నుంచి మే నెల వరకు 861 కోట్లను భక్తులు విరాళాలుగా సమర్పించగా, 602 కోట్ల 60 లక్షలు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్లు చేసినట్లు ఆలయ ఈఓ ధర్మారెడ్డి వెల్లడించారు.

కరెంటు అకౌంట్‌లో 139 కోట్ల నిధులు ఉన్నాయని, 120.24 కోట్లని వివిధ కార్యక్రమాలకు ఖర్చు చేయగా, శ్రీవాణి ట్రస్టు నిధుల డిపాజిట్లు ద్వారా 36.50 కోట్ల రూపాయల వడ్డీ వచ్చిందని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి చెప్పారు. 2019 సెప్టెంబర్ 23వ తేదీ నుంచి శ్రీవాణి ట్రస్ట్ కీ విరాళాలు సమర్పించిన భక్తులకీ వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తున్నామని, శ్రీవాణి ట్రస్టుకీ రూ 500, 300లకు భక్తులకీ రసీదు ఇవ్వడమనేది అవాస్తవమని వెల్లడించారు. అలాగే శ్రీవాణి ట్రస్టుకీ విరాళాలు ఇచ్చిన భక్తులకి రాజ్య మార్గం ద్వారా స్వామి వారి దర్శనం కల్పిస్తున్నామన్నారు.శ్రీవాణి ట్రస్టు ద్వారా విరాళాలు, నిధుల సేకరణ కార్యక్రమాలకు సంబంధించి పూర్తిగా పారదర్శకత పాటిస్తున్నట్లు చెప్పారు. శ్రీవాణి ట్రస్టు ప్రారంభించిన తర్వాత



దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపి, మొదటి ఆరు నెలల్లోనే ప్రక్షాలన చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 70 మంది దళారులను అరెస్ట్ చేసి, 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసిన ప్రతి ఒక్క భక్తుడికి రసీదులు ఇస్తున్నామని, ఇప్పటి వరకు 8 లక్షల మందికీపైగా భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామి వారిని దర్శించుకోగా ఎవరూ ఆరోపణలు చేయలేదన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనానికి వెళ్తే.. రసీదులు ఇవ్వలేదంటూ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ టీటీడీపై ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఎప్పుడు దర్శనానికి వచ్చారో చెబితే పరిశీలించి తాము రసీదులు ఇస్తామన్నారు. ఆధారాలు లేకుండా రాజకీయ పరంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్ని టీటీడీ ఛైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి మండిపడ్డారు.

# ప్రధాన పార్టీలకు బీసీల సెగ

## ఆశావాహుల్లో పలువురు జెడ్పిటిసిలు.. బిఎస్పి నుండి దాసరి ఉష.. ఒక్కతాటిపైకి బీసీ సంఘాలు

**జయభేరి, పెద్దపల్లి :**

ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీల సెగ తాకింది. పెద్దపెల్లి నియోజకవర్గంలో ఒక్కసారి బీసీ అభ్యర్థిగా బిరుదు రాజమల్లు టిడిపి హయాంలో శాసనసభ్యునిగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఇక అప్పటి నుండి ఇప్పటి వరకు బీసీలు అటు వైపు కన్నెత్తి చూడలేదు. ఆ తర్వాత ఎక్కువ మార్లు రెడ్డి వర్గం వారికే ఎమ్మెల్యే పదవులు దక్కాయి. కాంగ్రెస్ నుండి గీట్ల ముకుంద రెడ్డి కాగా, బిఆఆర్ ఎస్ నుండి దాసరి మనోహర్ రెడ్డి, ఒక్కసారి కమ్మ వర్గానికి ప్రాతినిధ్యం దక్కింది. ఇక బీసీల విషయానికి వస్తే మొదటి డబ్బులు, రెండు రాజకీయ పరిజ్ఞానం, చతురత, ఐక్యత లేదనే చెప్పాలి. దీంతో పలు దశల్లో బీసీ సంఘాలు పోరాటాలు చేస్తూనే ఉన్నా అన్ని పార్టీల నాయకులు ఒక్క తాటి మీదకు వచ్చేందుకు ఆ పార్టీలోని ప్రధాన తలలు వీరి మధ్యలో చిచ్చు పెట్టాయనే చెప్పాలి. అందులోని బీసీలనే తమ కోవర్టులుగా చేసుకొని ఏదో ఆశ చూపేవారు. కానీ ప్రస్తుతం కథ మరోలా తయారయ్యింది. ఇప్పుడు అధిష్టానం ప్రతికార్యకర్తకు, నాయకులకు సమ ప్రాధాన్యత ఇవ్వడంతో కొంతమంది పలుకుబడి గల బీసీ నాయకులు ఏకంగా అధిష్టానం పెద్దలనే కలుస్తున్నారు. మరీ ముఖ్యంగా బీసీ సంఘాలు ఏకం కావడం ఆయా పార్టీల్లోని నాయకులకు ప్రధాన బలంగా మారింది. డబ్బులు ఉన్నాయి పలుకుబడి పెరుగుతున్నది. దీంతో ఎమ్మెల్యే స్థాయిని కూడా దాటి వారి ప్రదర్శనలు ఉంటున్నాయి. వీరిని కట్టడి చేయలేము, అధిష్టానంకు ఫిర్యాదు చేద్దామంటే బీసీలు ఎక్కడ దూరమావుతారో అనే భయం. ఏదైనా నోరు జారితే కంపు చేసేందుకు సోషల్ మీడియా సిద్ధంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు పట్టుమని ఐదు నెలలు కూడా లేవు ప్రధాన పార్టీల్లోని ఎమ్మెల్యే అభ్యర్థులకు గెలుస్తామనే సంబరం కంటే ఈ బీసీ వర్గాల పోటే ఎక్కవగా ఉన్నది. ఆది నాయకత్వం వీరికి సీటు ఇస్తుందో లేదో తెలియదు కానీ ఎవరికీ వారే ఎమ్మెల్యే అభ్యర్థులుగా



ప్రచారం చేసుకుంటు న్నారు. కొంతమంది బీసీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలతో ఇప్పటికే ప్రజల నాలుకల్లో నానుతున్నారు. ఇక జడ్పీటీసీ నాయకులు తమ బలం పెంచు కునేందుకు నియోజకవర్గంలో ఏదో ఒక చోట ఏదైనా కార్యక్రమంలో తమ పలుకుబ డిని, సేవా దృక్పథం చూపించు కుంటు న్నారు. అన్ని కలిసి వచ్చి అధిష్టానం ఆదేశిస్తే నేను ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని చెప్పకనే చెప్పుకుంటున్నారు. బీసీ సంఘాలు 50 శాతం రిజర్వేషన్ కావాలంటూ పోరాటం సాగిస్తున్నారు. బీ ఎస్పీ పార్టీ నుండి బీసీ వర్గానికి చెందిన దాసరి ఉష ఎమ్మెల్యే బరిలో ప్రచారం మొదలు పెట్టింది. ప్రధాన పార్టీల్లో బీసీలైనా జడ్పీటీసీలు బొద్దుల లక్ష్మణ్, గంట రాములు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే వదులు కునేందుకు సిద్ధంగా లేరు. ఇప్పటికే జూలపల్లి జడ్పీటీసీ లక్ష్మణ్ పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకత్వంలో ఉండగా, నియోజకవర్గంలో కెసిఆర్ సేవా దళం పేరుతో చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ప్రచారం బాగా పెరిగింది. ఓదెల జడ్పీటీసీ గంట రాములు ఎమ్మెల్యే బరిలో ఉన్నాని బహిరంగానే సవాల్ విసిరారు. కాంగ్రెస్ భరోసా యాత్రలో తన వర్గం వారితో బట్టీ విక్రమార్క ముందు బలం చూపించుకున్నారు. ఒకవేళ బిఆరెఎస్ పార్టీ సిట్టింగ్ లకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని పక్షంలో మిగిలిన పార్టీలు కూడా అదే బాటలో నడవక తప్పని పరిస్థితి నెలకొంది.

# మరోసారి వైకాపా ప్రభుత్వమే



**జయభేరి, అమరావతి :**

దేశ వ్యాప్తంగా అప్పుడే సార్వత్రిక ఎన్నికల సందడి నెలకొంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. బీజేపీని గద్దె దింపాలనే పట్టుదలతో విపక్షాలు కలసికట్టుగా ముందుకు సాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు, రేపు బెంగళూరులో విపక్షాల నేతలు సమావేశమవుతున్నారు. మరోవైపు రేపు ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలతో బీజేపీ సమావేశాన్ని నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా హాజరుకాబోతున్నారు.

ఈ నేపథ్యంలో, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... ఢిల్లీలో 30 పార్టీలతో ఎన్డీయే సమావేశం, బెంగళూరులో 24 పార్టీలతో విపక్ష సమావేశం జరగబోతున్నాయని చెప్పారు. ఈసారి ఢిల్లీ అధికారానికి మార్గం ఏపీ గుండానే వెళ్తుందని అన్నారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టాలంటే అది వైసీపీ మద్దతుతోనే సాధ్యమని చెప్పారు. ఏపీలో ప్రజల ఆశీర్వాదాలు కేవలం వైసీపీకి మాత్రమే ఉన్నాయని తెలిపారు. జాతీయ మీడియాతో పాటు, ఇప్పటి వరకు జరిగిన అన్ని సర్వేలు వైసీపీ మరోసారి ఘన విజయం సాధించబోతోందని చెప్పాయని అన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల పతకాల పంట



**జయభేరి, పెద్దపల్లి:**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఈ నెల 15, 16వ తేదీల్లో హైదరాబాద్ లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు అండర్14 విభాగంలో పోటీ పడి పలు పతకాలు సాధించారు. పానుగంటి అశ్విత్ (గోల్డ్ మెడల్), కొయ్యడ గౌతమ్ (సిల్వర్ మెడల్), అమృతేశ్వర్, ఎ. నవదీప్, ఎం. మన్విత్ రెడ్డి లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సి న అవసరం ఉన్నదని, అందుకే మా పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్న ట్లు చెప్పారు. అనంతరం పతకాలు సాధించి పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులను, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ సెంటిమెంట్ ఆలయంలో దొంగల హల్ చల్

**జయభేరి, సిద్దిపేట :**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు సెంటిమెంట్ అయిన ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం కొనాయిపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి దొంగలు పడ్డారు. గుడిలోని హుండీని ఎత్తుకెళ్లారు. కేసీఆర్కు ఈ ఆలయం అత్యంత ఇష్టమైనది. గతంలో ఏ ఎన్నికల్లో పోటీ చేసినా ముందు నామినేషన్ పత్రాలను ఈ ఆలయంలో పెట్టి పూజలు చేసి, ఆ తర్వాతే నామినేషన్ దాఖలు చేసేవారు. తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు కూడా ముందు ఇక్కడికి వచ్చి పూజలు చేసి వెళ్లారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కేసీఆర్ పలుమార్లు ఈ ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

మంత్రి హరీశ్ రావుకూ ఈ ఆలయం అత్యంత సెంటిమెంట్. ప్రతి ఎన్నికలప్పుడు ఇక్కడ నామినేషన్ పత్రాలకు పూజలు చేయించడాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయంలో దొంగలు పడటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నారు. దొంగలు మరికొన్ని ఆలయాల్లో కూడా చోరీ చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంకా ఆచూకి తెలియని బీజేపీ నేత మిస్సింగ్ కేసు




**జయభేరి, మేడ్చల్ :**

గత ఐదు రోజుల క్రితం అల్వాల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కనిపించకుండా పోయిన ముక్కెర తిరుపతిరెడ్డి కేసు ఇంకా దర్యాప్తు దశలోనే వుంది. ఇంకా ఆచూకీ లభ్యం కాలేదని తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సరైన విచారణ జరపడం లేదని ఆచూకీ తెలుపడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. ఘట్కేసర్ లో ఆటో ఎక్కినట్లు సి సి కెమెరాల్లో గుర్తించి అతనితో పాటు వున్నల కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కాని ఇప్పటి వరకు తన భర్త సమాచారం అందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని తిరుపతి రెడ్డి భార్య సుజాత అన్నారు. తన భర్తకు సంబంధించిన సమాచారాన్ని అందించాలి. లేనిపక్షంలో పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యకు పాల్పడుతానని ఆమె అన్నారు.

# గుంటూరు జిల్లాల్లో వారు ఇటూ.. వీరు అటూ

**జయభేరి, గుంటూరు :**

ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలలో కీలక పరిణామాలు చోటు చేసుకోన్నున్నట్లుగా కనిపిస్తోంది. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నుంచి ప్రముఖ నాయకులు గేటు దూకనున్నారని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ నడుస్తుంది. ఎంపీగా ఉన్నా తనకు ప్రాధాన్యం లేదని ఒకరు భావిస్తుంటే.. జిల్లాలో కీలక నాయకుడిగా ఉన్న తన మాటకు అధిష్ఠానం కనీస విలువ ఇవ్వడం లేదని ఓ కురువృద్ధ నేత భావిస్తున్నారట!నర్సారావుపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి లావు శ్రీకృష్ణ దేవరాయలు 2019 ఎన్నికలలో విజయం సాధించారు. పార్టీ ఆరంభం నుంచి దేవరాయలు పార్టీతోనే ఉన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధిపతిగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు పరిచయం. నర్సారావుపేట ఎంపీగా ఎన్నిక అయిన తర్వాత పార్టీలో లుకలుకలుకలతో ఇబ్బందులకు గురౌతున్నారు దేవరాయలు. చిలకలూరిపేట నియోజకవర్గం నర్సారావుపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రొటోకల్ మర్యాదలు కూడా దక్కటం లేదట. ఆ నియోజవర్గ ఎమ్మెల్యే విడదల రజనీకి, ఎంపీకి మధ్య గ్యాప్ అంతకతకూ పెరుగుతుంది. తన పర్మిషన్ లేకుండా తన నియోజకవర్గంలోకి ఎంపీ ఎలావస్తారని అనేక సార్లు రోడ్డెక్కిన పరిస్థితులు ఉన్నాయిలావు కృష్ణ దేవరాయలు ఊహించింది ఒకటి జరుగుతుంది మరొకటి. గత టీడీపీ ప్రభుత్వంలో నారాయణ విద్యాసంస్థల అధిపతి నారాయణకు ఇచ్చినంత ప్రాధాన్యం వైసీపీ ప్రభుత్వంలో దక్కుతుందని భావించి భంగపడ్డారు దేవరాయలు. ఎంపీ కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని భావిస్తున్నారట. మెడికల్ కాలేజ్ పర్మిషన్ కోసం కూడా ప్రయత్నించి భంగపడ్డారట. తన మాటకు పార్టీలో విలువ లేకపోవడం తీవ్రంగా బాధిస్తుందట. ఈ నేపథ్యంలో ఆయన టీడీపీ లోకి వెళతారన్న వార్తలు లోకల్ గా హల్ చల్ చేస్తున్నాయి.ఇప్పటికే టీడీపీ అధిష్ఠానంతో టచ్ లో ఎంపీ ఉన్నారన్న వార్తలు ఊపందుకున్నాయి.



గుంటూరు ఎంపీగా టీడీపీ నుంచి రెండోసారి విజయం సాధించిన గల్లా జయదేవ్ సైలెంట్ అయ్యారు. పార్టీకూడా జయదేవ్ స్థానంలో మరో అభ్యర్థి కోసం చూస్తుందట. గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కమ్మ కులానికి చెందిన వారైతే విజయం తథ్యమని టీడీపీ భావిస్తుంది. కులం కూడా తోడవటంతో వైసీపీ నుంచి టీడీపీ లోకి లావు దేవరాయలు జంప్ అవుతున్నారని, గుంటూరు ఎంపీ అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేయబోతున్నరన్న టాక్ అయితే వినపడుతోందిటీడీపీ నర్సారావుపేట ఎంపీగా పోటీ చేసి లావు కృష్ణ దేవరాయలు చేతిలో రాయపాటి సాంబశివరావు ఓడిపోయారు. 2014, 2019 రెండు సార్లు నర్సారావుపేట పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసి ఓడిపోయారు రాయపాటి. కాంగ్రెస్ పార్టీలో జిల్లాను శాసించిన వ్యక్తి రాయపాటి. ఎంతో మందికి రాజకీయ బిక్ష పెట్టిన చరిత్ర ఆయనది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 2014లో టీడీపీలో జాయిన్ అయిన నుంచి పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది రెండు సార్లు పోటీ చేసి ఓడిపోవడం ఒక కారణం అయితే.. వయోభరం, కొత్త తరం రాజకీయం మరో కారణం. తన బద్ధ శత్రువు కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలోకి రావడం.. జిల్లా నాయకులంతా అయనతో టచ్ లోకి వెళడంతో అసలు ప్రాధాన్యం లేకుండా పోయిందని రాయపాటి భావిస్తున్నారట.తనకు ఎంపీ సీటు, తన కుమారుడు, కోడలకి ఎంఎల్ఏ సీటు ఇవ్వాలని చంద్రబాబును కోరారు. అయితే పరిగణనలోకి కూడా తీసుకోకపోవడం అవమానంగా భావిస్తున్నారట. వైసీపీలోకి వెళ్ళేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారట. వైసీపీ అధిష్ఠానం వరకు తన విన్నపాన్ని పంపారట. మరి ఏమి జరుగుతుందో చూడాలి. ఒకే పార్లమెంటు నియోజకవర్గం ప్రత్యర్థులుగా పోటీ చేసిన అ ఇద్దరూ కుండ మార్పిడి లాగా సొంత పార్టీని వీడి ప్రత్యర్థి పార్టీలోకి చేరేందుకు ప్రయత్నించడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

రాజకీయంగా ఆదరణ కోల్పోయిన రాజకీయ భీష్ముడు రాయపాటి సాంబశివరావు వైసీపీలోకి.. యువ ఎంపీ వైసీపీ నుంచి టీడీపీ లోకి వస్తున్నారన్న వార్తలు మాత్రం ఉమ్మడి గుంటూరు జిల్లాలో సందడి చేస్తున్నాయి.

# శ్రావణమాసం నుంచే విశాఖ నుంచే పరిపాలన

**జయభేరి, విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే.. టక్కున సమాధానం చెప్పే పరిస్థితి లేదు. చట్టప్రకారమైతే.. ప్రస్తుతానికి అమరావతే రాజధాని. కానీ వైసీపీ ప్రభుత్వం.. 3 రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చాక.. రాజధాని ఏది అనే ప్రశ్నకు కచ్చితమైన ఆన్సర్ లేని పరిస్థితి ఉంది. 3 రాజధానులకు మొగ్గు చూపిన ప్రభుత్వం.. పోనీ ఆ దిశగా అడుగులు వేసిందా అంటే అదీ లేదు. అందుకు న్యాయపరమైన అడ్డంకులు సవాలు విసరడంతో.. ఆ చిక్కులను సరిదిద్దుతూ ఉండగానే... నాలుగేళ్లు అయిపోయాయి. ఇప్పుడు ఎన్నికల ఏడాది వచ్చేసింది. ప్రజలంతా ఆ మూడ్‌లోకి వెళ్లిపోయారు. ఇలాంటి సమయంలో.. మళ్లీ రాజధాని అంశాన్ని తెరపైకి తెచ్చారు ఓ నేత.టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కొన్ని ఆసక్తికర కామెంట్స్ తాజాగా చేశారు. త్వరలోనే విశాఖకు సీఎం క్యాంప్ ఆఫీస్ తరలిపోతుంది అని తెలిపారు. న్యాయపరమైన అడ్డంకుల వల్ల.. ఇప్పటివరకూ ఇది ఆలస్యం అయ్యిందని అన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో సీఎం జగన్ విశాఖకు వెళ్లిపోయి.. అక్కడి నుంచే పరిపాలన సాగిస్తారు అని ఆయన చెప్పారు. దాంతో.. మళ్లీ 3 రాజధానుల అంశం తెరపైకి వచ్చినట్లైంది.సీఎం జగన్ తలచుకుంటే.. విశాఖకు వెళ్లి పరిపాలన సాగించడం పెద్ద మ్యాటరేమీ కాదు. ఐతే.. కోర్టుల్లో ఉన్న సమస్యలకు ఆన్సర్ దొరకాలి. అలా జరగకముందే విశాఖకు వెళ్తే.. తీరా కోర్టు తీర్పు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వస్తే.. అది ప్రభుత్వానికి మరో సమస్య అవుతుంది. అందువల్ల న్యాయపరమైన చిక్కుల్ని సెటిల్ చేసుకున్నాకే వెళ్లడం బెటరనే అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.విశాఖకు వెళ్లకుండా తాడేపల్లి నుంచే పనులు కానిస్తే.. వైసీపీ ప్రభుత్వానికి మరో రకమైన సమస్య వస్తుంది. మూడు రాజధానులపై ప్రభుత్వం ఏమీ చెయ్యలేకపోయిందని విపక్షాలు విమర్శించే ప్రమాదం ఉంది. అందువల్ల ఎన్నికలు వచ్చేలోపు.. ఎలాగైనా విశాఖ నుంచి పాలన సాగిస్తే.. పంతం నెగ్గించుకున్నట్లు అవుతుందనే వాదనను కొందరు పార్టీలో వినిపిస్తున్నారు. మరి సీఎం జగన్ ఏం చేస్తారన్నది ఆసక్తికరం.




టైమ్ ప్రకారం ఎన్నికలు జరిగేటట్లైతే.. వచ్చే సంవత్సరం ఏప్రిల్‌లో జరుగుతాయి. ఐతే.. సాధారణంగా ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచీ.. ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టవు. ఆ ప్రకారం చూస్తే.. అక్టోబర్ లోపే ప్రభుత్వం మూడు రాజధానులపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

మరోవైపు ముందస్తు ఎన్నికలు వస్తాయనే ప్రచారం కూడా ఉంది. అదే నిజమైతే.. విశాఖకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఇప్పుడు మళ్లీ ఈ అంశం హాట్ టాపిక్ అయ్యింది.

# సినిమా స్టోరీ చెప్పిన స్వర్ణలత

**జయభేరి, విశాఖపట్టణం :**

విశాఖలో నోట్ల మార్పిడి వ్యవహారంలో ఏ4 నిందితురాలిగా ఉన్న సీఐ స్వర్ణలత ఒక్కరోజు కస్టడీ ముగిసింది. ఆమెను గురువారం ఉదయం జైలు నుంచి తీసుకొచ్చి ఎంవీపీకాలనీ పోలీసు స్టేషన్‌లో ప్రశ్నించారు.. అనంతరం శుక్రవారం ఉదయం ఆమెను కేజీహెచ్‌కు తరలించి, వైద్య పరీక్షలు చేసి తిరిగి జైలుకు తరలించారు. కస్టడీ విచారణలో స్వర్ణలత సంచలన విషయాలు వెలుగలోకి వచ్చాయి. మోసం చేయాలన్న కుట్రలో భాగంగానే రూ.2వేల నోట్ల మార్పిడి డ్రామా ఆడినట్లు తెలుస్తోంది. రిటైర్డ్ నేవీ ఉద్యోగులు స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టినట్లు సమాచారం. రూ.12లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన డబ్బులు డిక్కీలో స్టెప్నీ టైర్ కింద ఉంచారు.స్వర్ణలత సినిమా స్టోరీలు చెప్పి విచారణ అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు నోట్లు మార్పిడికి సిద్ధంగా గ్యాంగ్ చెప్పారట. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే కానీ రూ. కోటి తాము తీసుకుని వెళ్ళలేదని చెప్పారు. రూ.2వేల నోట్ల మార్పిడి దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. సినిమాలపై ఆసక్తి ఉండటమే కొంపముంచిందని స్వర్ణలత కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలిసింది. షూటింగ్‌లోనే ఏ1 సూరి ద్వారా మరో పెద్ద వ్యక్తి పరిచయమైనట్లు విచారణలో ఆమె చెప్పారట.ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు సీఐ స్వర్ణలత అంగీకరించారట. కేవలం తాను డబ్బుకు ఆశపడి మాత్రమే తప్పు చేసినట్లుగా చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాదు భార్య జైలులో ఉన్న సరే.. సీఐ స్వర్ణలత భర్త అమెరికా నుంచి ఇండియాకి రాలేదని చెబుతున్నారు. ఆమె భర్త అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖలో చదువుతున్న స్వర్ణలత కుమారుడు కూడా ఇప్పటి వరకు ఆమెను చూడటానికి రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందంటున్నారు.రూ.2వేల నోట్ల మార్పిడి పేరుతో రిటైర్ నేవి ఉద్యోగుల్ని బెదిరించి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై సీఐ స్వర్ణలత, మరో ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటకొచ్చాయి. స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టిన రిటైర్డ్ నేవీ ఉద్యోగులు.. రూ.12 లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన నగదు డిక్కీలో స్టెఫీన్ టైర్ కింద ఉంచారని తేల్చారు.. అయితే, విచారణ సమయంలో సినిమా స్టోరీలు చెప్పి అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం స్వర్ణలత చేస్తున్నారట.. కానీ, డిపార్ట్‌మెంట్‌లో పని చేశారు కనుక మర్యాదగా అడుగుతున్నాం.. నిజాలు చెప్పండని సీనియర్ ఆఫీసర్ క్లాస్ తీసుకున్నాడట.అయితే, స్వర్ణలత అండ్ గ్యాంగ్ వెల్లడించిన సమాచారంతో షాక్ అయ్యారు విచారణ అధికారులు.. పెద్ద ఎత్తున నోట్లు మార్పిడికి సిద్ధంగా ఉన్నట్టు నమ్మించే ప్రయత్నం చేసిన గ్యాంగ్.. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే.. కానీ, కోటి రూపాయలు తాము తీసుకుని వెళ్ళలేదని వెల్లడించింది.. కాల్ డేటా ఆధారంగా నిందితులు ఇచ్చిన సమాచారం నిర్ధారించుకుంది విచారణ బృందం.. ఇక, రెండు వేల నోట్ల మార్పిడి పేరుతో దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించింది ముఠా.. ఓ రాజకీయ నాయకుడు ప్రమేయంపై అనుమానం తలెత్తడంతో నివృత్తి చేసుకున్నారు పోలీసులు.. అయితే, సినిమాల మోజే కొంప ముంచిందని విచారణ సమయంలో కన్నీళ్లు పెట్టుకున్నారట సీఐ స్వర్ణలత.. షూటింగ్ లోనే ఏ1 సూరి పరిచయం అయినట్టు చెప్పిన రిజర్వ్డ్ ఇన్‌స్పెక్టర్.. ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు తెలిపారట.. అంతా సూరిబాబే చేశాడు.. నా పాత్ర నామమాత్రమే అని చెప్పారట.. అసలు విషయం దాటవేస్తూ.. తన కెరీర్ పాడైపోయిందంటూ కన్నీరు పెట్టుకున్నారట స్వర్ణలత.. అయితే, సీజ్ చేసిన ఫోన్‌లోని డేటాతో తన వ్యక్తిగత జీవితం ముడిపడి ఉందని ఆమె ప్రాధేయపడ్డారట.. ఇక, డీసీపీ పర్యవేక్షణలో 24 గంటలు దర్యాప్తు కొనసాగింది.. స్వర్ణలత అభ్యర్ధనలు అధికారులు పట్టించుకోలేదు.. జాలిపడితే మా జీవితాలు కాలిపోతాయని కఠినంగా చెప్పారట ఉన్నతాధికారులు.





సీఐకు సినిమాలంటే పిచ్చి.. ఈ క్రమంలోనే ఓ సినిమాలో ఆమె నటిస్తున్నట్లు వార్తలొచ్చాయి. స్వర్ణలత డ్యాన్స్ చేసిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఆ సినిమాలో హీరోయిన్ అంటూ వార్తలురాగా.. డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు.విశాఖ సీఐ స్వర్ణలత కేసులో 'సినిమా' ట్విస్టులుసీఐ స్వర్ణలత తమ సినిమా 'ఏపీ 31'లో హీరోయిన్ కాదని దర్శకుడు కేవీఆర్ తెలిపారు. తమ సినిమాలో సీఐ ఓ అతిథి పాత్రలో మాత్రమే ఆమె నటించారన్నారు. ఈ మూవీలో ఆమె పెట్టుబడులు పెడుతున్నారన్న ప్రచారం అవాస్తవమని.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న స్వర్ణలత డ్యాన్స్ వీడియోలు తమ సినిమాలోవి కాదని చెప్పారు. తాము తీస్తున్న మూవీలో బిగ్‌బాస్ ఫేమ్ లహరి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు కేవీఆర్ తెలిపారు. తమ చిత్రంపై సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదన్నారు.




# 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం

**జయభేరి, కర్నూలు :**

కర్నూలు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయానికి నిత్యం వేల మంది భక్తులు వస్తుంటారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పిలువబడే మంత్రాలయం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. ఈ క్షేత్రంలో ఎప్పటి కప్పుడు కొత్త కొత్త హంగులతో అభివృద్ధి చేస్తూ స్వామి వారికి నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా స్వామి వారికీ గజవాహన, పల్లకి వంటి రకరకాల సేవలతో స్వామి వారికీ పూజలు చేస్తుంటారు. ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా మరో వైపు పర్యటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో మరో విశిష్టత చేరబోతుంది. మంత్రాలయం ఆలయం సమీపంలో 10 ఎకరాల విస్తీరణంలో 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ విగ్రహం కోసం దాదాపుగా 250 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.కర్నూలు జిల్లాలో వేదభూమి అయిన రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్న మఠం మంత్రాలయం ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా, మరో వైపు పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో 108 అడుగుల ఎత్తయిన శ్రీరాముడి కాంస్య విగ్రహం ఏర్పాటు కానుంది. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో జై శ్రీరామ ఫౌండేషన్ దీనికోసం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రాలయంలో ఎమ్మిగనూరు రోడ్డు వైపున ఉన్న మఠానికి చెందిన 10 ఎకరాల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మంత్రాలయంలో శ్రీరాముడి నమూనా విగ్రహాన్ని ప్రతిష్టించి చండీయాగం చేశారు. విగ్రహం, ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈ నెల 18న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ వర్చువల్గా ప్రారంభించేందుకు అంగీకరించినట్లు జై శ్రీరామ్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎంపీ శ్రీధర్, కె. రాములు తెలిపారు.మొత్తం రూ.250 కోట్లతో కాంస్య విగ్రహం, చుట్టూ తొమ్మిది ఆలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. కాంస్య విగ్రహాన్ని ఢిల్లీలో తయారు చేస్తున్నారని, అది పూర్తి కావడానికి మరో ఎనిమిది నెలలు సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లాల్లో వజ్రాలు



**జయభేరి, గుంటూరు :**

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో వజ్రాలు దొరుకుతున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. దీంతో జనాలు భారీ సంఖ్యలో అక్కడికి క్యూ కట్టి.. వెతుకులాట ప్రారంభించారు. పిడుగురాళ్ల రోడ్డు శివారు ప్రాంతమైన బసవమ్మ వాగు దగ్గర రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు.. అక్కడ రోడ్ల కోసం బెల్లంకొండ నుండి తెచ్చిన ఎర్రమట్టిని పోశారు. ఈ విషయం తెలిసిన కొందరు వజ్రాలు, రంగు రాళ్లు దొరుకుతాయేమోనని వేట మొదలు పెట్టారు. వర్షం పడితే చాలు గుంపులు, గుంపులుగా వెళ్లి రోజంతా అక్కడే ఉండి రాళ్ల కోసం కోసం వెతుకుతున్నారు.ఈ విషయం తెలియడంతో సత్తెనపల్లితో పాటుగా చుట్టుపక్కల ఉన్న నరసరావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, వినుకొండ ప్రాంతాల నుంచి కూడా వాహనాలలో జనాలు అక్కడికి వచ్చి.. ఒకటి దొరికినా చాలని వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. గతంలో బెల్లంకొండ మండలం కోళ్లూరులో వజ్రాలు దొరికాయనే ప్రచారం ఉంది. అక్కడ కూలీలను పెట్టి మరీ వజ్రాల కోసం గాలించారట.. ఆ ప్రాంతం నుంచి తెచ్చిన మట్టి కావడంతోనే ఇలా గాలిస్తున్నారు. అందులో పక్కాగా వజ్రాలు, రంగు రాళ్లు ఉంటాయని నమ్ముతున్నారుఅంతేకాదు వజ్రాల టెస్టింగ్ మెషిన్‌లతో బంగారు వర్తక వ్యాపారుల దర్శనమిస్తున్నారట.. బంగారు వ్యాపారులు టెస్టింగ్ మెషీన్‌లతో వ్యాపారం ప్రారంభించారట. టెస్టింగ్‌కు రూ.100 తీసుకుంటున్నారట. గతంలో కూడా తొలకరి జల్లులు పడగానే పల్నాడు జిల్లాలోని స్థానికులు కోళ్లూరు వెళ్లి.. అక్కడ కొండల్లోనే ఉంటూ వజ్రాలు కోసం వెతికేవారని చెబుతున్నారు. ఇప్పుడు అదే నమ్మకంతో బసవమ్మ వాగు వద్ద జరుగుతున్న వజ్రాల వేట కొనసాగుతోంది.సాధారణంగా రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తొలకరి వానలు పడగానే వజ్రాల కోసం వేట ప్రారంభమవుతుంది. ఇటీవల పలువురు రైతులు, వ్యవసాయ కూలీలకు వజ్రాలు దొరికాయి.. వాటిని దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీపడుతుంటారు. ఒక్క వజ్రం దొరికితే చాలు లక్షాదికారి, కోటీశ్వరులు కావొచ్చని ఆశగా వెళుతుంటారు. పల్నాడు జిల్లాలో కూడా అదే ఆశతో జనాలు వజ్రాల వేటకు వెళుతున్నారు

jayabheridaily.com

ప్రభాత జయభేరి

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కొప్పుల

**జయభేరి, ఇంద్రకీలాద్రి :**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధి, మైనారిటీ సంక్షేమం, వృద్ధ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి వచ్చారు. అయనకు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, , కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**జయభేరి, మేడ్చల్ :**

ఒక లారీ బొలెరో కారు డి కొని ముగ్గురు మరణించిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై చోటుచేసుకుంది.ఓఆర్ఆర్ పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ నుండి కీసర వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ పైనుండి ఎగిరి ఎదురుగా వస్తున్న బొలెరో కారును డి కొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికకడే మృతి చందరు. బొలెరో కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా అందులో ఇద్దరు మరణించారు ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు మృతి చందగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరేకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని క్షతగాత్రులను అంబులెన్సు లో ఆసుపత్రికి తరలించారు.

## రోటరీ క్లబ్ ద్వారా ఉచితంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ

**జయభేరి, నంద్యాల :**

విద్యా సంవత్సర ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల వితరణ చేస్తున్నట్టు నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షులు కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి అన్నారు.

సోమవారం నాడు నంద్యాల లోని ఎన్విఎస్ రోటరీ భవన్ లో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండే దస్తగిరి అధ్వర్యంలో ఉచితంగా ఉర్దూ పాఠశాల, గవర్నమెంట్ పాఠశాల, మరియు చిన్మయ మిషన్ స్కూల్ విద్యార్థులకు ₹10 వేల విలువ గల నోట్ పుస్తకాలనురోటరీ క్లబ్ పిడిసి కందుకూరి శ్రీరామ మూర్తి దంపతుల సహకారముతో అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండే దస్తగిరి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి రోటరీ క్లబ్ ఎప్పుడూ దోహదం చేస్తుందనీ విద్యార్థులు సమాజలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యా ఎంతగానో దహద పడుతుంది, వచ్చిన అవకాశాలను సద్వినయోగం చేసుకోవాలని తెలిపారు. దాత రోటరీ క్లబ్ పిడిజి శ్రీరామమూర్తి మాట్లాడుతూ నోట్ పుస్తకాల పంపిణీ విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు దోహదపడుతుంది అని, పేద విద్యార్థుల అభివృద్ధి కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. కార్యక్రమములో కె. రామలింగ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విద్యార్థి దశలో కష్టపడి పనిచేయడం, పట్టుదల, నేర్చుకొని మంచి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, విశ్వనాథ్, సభ్యులు గుప్తా, సుబ్బరామయ్య, డాక్టర్ కళామురళి, నాగ రాజారావు, రాగి రమేష్, ఎం రాజశేఖర్, సాయి సత్యనారాయణ, నెరవాటి సత్యనారాయణ, కైలాష్ నాథ్ రెడ్డి, విజయసేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, అశోక్ రెడ్డి, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, మామిడి మధుసూదన్, జిఎంవి సుబ్బారెడ్డి, ఆదినారాయణ , సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోత మిషన్ లో అగ్ని ప్రమాదం

**జయభేరి, ఒంగోలు :**

ప్రకాశం జిల్లా రాచర్ల మండలం చెర్లోపల్లి సమీపంలోని అమరావతి జాతీయ రహదారి పక్కన కోత మిషన్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన నిన్న జరిగింది సంఘటనలో రెండు లక్షల రూపాయలకు పైగా విలువచేసే కలప కాలిపోయింది. గుర్తుతెలియని వ్యక్తులు కలపకు నిప్పంటించడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు కోత మిషన్ నిర్వాహకుడు తెలిపాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే చాలా మేరకు కలప కాలిపోయింది.

## డీజీపీ అపాయిట్ మెంట్ ఇవ్వడంలేదు

**జయభేరి, విశాఖపట్నం :**

తనపై అనేక జుగుప్సాకరమైన రాతలు రాయిస్తోంది సీఎం జగన్ భార్య భార తియేనని, స్వయంగా సీఎం సలహాదా రు సజ్జల రామ కృష్ణారెడ్డి కుమారుడు సజ్జలు భార్గవ రెడ్డి సోషల్ మీడియా లో ఈ రాతలు రాయిస్తున్నారని తెలు గు మహిళా అధ్యక్షురాలు వంగలపూ డి అనిత ఆరోపించారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో అనిత మాట్లాడు తూ.. చదువుకున్న దళిత ఆడబిడ్డ పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని తనకు అండగా నిలిచింది చంద్రబాబు అన్నారు. విమర్శించారు కదా అని.. ఇంట్లో కూర్చునే మనిషిని కాదని, పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మేం అడిగే ప్రశ్నలకు వైసీపీ నేతలు జవాబు చెప్పడం లేదన్న అనిత.. టీడీపీ, ఇతర పార్టీల మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఎప్పట్నుంచి చేస్తారో చెప్పాల ని డిమాండ్ చేశారు. వైసీపీ అధికా రంలోకి వచ్చిన నాలుగేళ్లలో 4 వేల అత్యాచారాలు జరిగాయని.. న్యాయ స్థానాలు సుమోటోగా తీసుకుని దర్యాప్తునకు ఆదేశించాల్సిందిగా అనిత కోరారు. మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య ప్రచారాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీని కలిసి ఫిర్యాదు చేద్దామంటే అపాయిం ట్మెంట్ ఇవ్వడం లేదని అనిత తెలిపారు.

## జనసేన నిరసన

**జయభేరి, విశాఖపట్నం :**

విశాఖ జిల్లా పాత గాజువాక జంక్షన్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గాజువాక జనసేన పార్టీ అధ్యక్షుడు కోన తాతారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థ పై మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసిపి నాయకులు పవన్ పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పాత గాజువాక జంక్షన్లో సీఎం జగన్ ఫోటోను దగ్ధం చేసిన జనసైనికులు వాలంటీర్ వ్యవస్థ పై పవన్ వాఖ్యలను వక్రీకరించారు అంటూ రోడ్డుపై బైటయించారు జనసేన నాయకలు, కార్యకర్తలు.హలో ఏపీ ... బైబై వైసీపీ అంటూ నినాదాలు చేసిన జనసైనికులు నాయకులు అనం తరం పవన్ ఫోటోకి పాలభిషేఖం చేసారు.

## ఎస్కేయూలో గవర్నర్ నజీర్

**జయభేరి, అనంతపురం :**

అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ యూనివర్సిటీకి చేరుకున్నారు. ముందుగా యూనివర్సిటీ ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అకడమిక్ బ్లాక్ ను, యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. తరువాత మెన్స్ బాలుర హాస్టల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ లు, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లో ఉద్రిక్తత

**జాతీయ రహదారని దిగ్బంధించిన మడకల వారి పల్లె దళితులు**

**దళితులకు ఇచ్చిన భూములు జగనన్న స్మార్ట్ సిటీకి ఇవ్వడం పట్ల దళితుల ఆగ్రహం**



**జయభేరి, బద్వేలు :**

బద్వేల్ లో సోమవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి జాతీయ రహదారి 67 మడకలవారిపల్లె దళితులు దిగ్బంధించి ఆందోళన చేశారు ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు దళితుల ఆందోళన సాగింది పోలీసులు రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి వారిని అదుపుచేసి వారిని శాంతింప చేశారు వివరాల్లోకి వెళితే 1972 లో 32 మంది దళితులు కు 64 ఎకరాలు సాగుభూమి ఇచ్చారు ఎక్సల్ అనుమతితో ప్రభుత్వం ఈ భూములు ఇవ్వడం జరిగింది ఈ భూముల్లో ప్రస్తుతం జగనన్న స్మార్ట్ సిటీ నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది దాదాపు 30 ఎకరాల్లో జగనన్న స్మార్ట్ సిటీ నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు సోమవారం ఉదయం స్మార్ట్ సిటీకి కేటాయించిన భూములు చదును చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేయడంతో దళితులంతా ఏకమై ఆందోళన చేపట్టారు . ఈ సందర్భంగా "రాస్తారోకో"ను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.. పేదలైన దళితులకు భూములు ప్రభుత్వమే చట్టబద్ధంగా గతంలో భూములు ఇచ్చారని ఈ భూములను అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ విలువైన భూములు దళితులకు చెందకూడదని ఏకపక్షంగా వ్యవహరించడం దారుణం అని దళితుల జోలికి ఎవరు వచ్చినా "ఎర్రజెండా సహించదని " ఈ సందర్భంగా హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వులు కూడా ఖాతరు చేయకుండా వ్యవహరించడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని దీనికి బదులుగా అధికారులను దోషులుగా చట్టం ముందు నిలబెడతామని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా పైగా ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం లో దళితులను అభివృద్ధికి దూరం చేయడం దారుణం అని ఇదివరకే సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ నిర్మాణం పేరుతో వందలాది ఎకరాలు దౌర్జన్యంగా లాక్కోవడమే కాక ఫ్యాక్టరీకి కేటాయించిన భూమిలో మిగులుగా ఉన్న భూమిలో వైసిపి అధికారపక్ష నాయకులు భాగాలుగా విభజించుకుని భూములను అనుభవించుకుంటూ పేదల పొట్ట కొట్టారని ఇది చాలదన్నట్టుగా ఈ భూమిపై హక్కులు కలిగిన దళితుల నుండి దౌర్జన్యంగా లాక్కోవడం ఏంటని ప్రశ్నించారుఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా రాష్ట్రస్థాయి ఉద్యమంగా మలుస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బందెల ఓబయ్య. సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య.సిపిఐ. అర్బన్ రూరల్ కార్యదర్శులు నాగ దాసరి ఇమ్మానుయేలు. కాగా దళితులకు నచ్చచెప్పేందుకు బద్వేలు రూరల్ సీఐ హనుమంతు నాయక్ గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ అట్లూరు ఎస్సై రాజు గోపవరం మండల తాసిల్దార్ దామోదర్ రెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి వీఆర్వోలు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు మధ్యాహ్నం రెండు గంటల వరకు వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని సమాచారం మాకు కేటాయించిన భూములు మాకే కావాలని దళితులు గట్టిగా పట్టుపట్టారు కాగా అధికారులు ఒక రాజీ ప్రయత్నం చేశారు పి పి కుంటలో నిర్మిస్తున్న సెంచరీ కర్మాగారం వద్ద అర్థ ఎకరా గోపవరం మండలం బేతాయి పల్లె గ్రామంలో ఎకరా బద్వేల్ పట్టణం మడకలవారిపల్లె రెవెన్యూ పొలంలో ఒక టిన్నర సెంటు స్థలం ఇస్తామని రెవెన్యూ అధికారులు ప్రతిపాదించారు కానీ ఈ ప్రతిపాదనకు దళితులు అంగీకరించలేదని సమాచారం.




## అలయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం

**జయభేరి, కోరుట్ల :**

న్యాయవాద వృత్తి తోపాటు సామాజిక సేవ రంగంలో అలయన్స్ క్లబ్ ద్వారా సేవలను అందిస్తున్న న్యాయవాదులు అలై. కటుకం రాజేంద్రప్రసాద్, అలై. ఐత సంధ్య, అలై. గోనె రాజేష్ ఖన్నా లను అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ప్రపంచ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలయన్స్ క్లబ్ కోరుట్ల ద్వారా గత పది సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొనడం వృత్తి రీత్యా న్యాయవాదు లైనప్పటికీ ప్రవృత్తి సామాజిక సేవగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా గవర్నర్లు అలై .కటుకం సురేందర్, అలై .కైలాస నాగేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అలై పాటిల్ ధరందీప్ ,సెక్రటరీ గోనె శ్రీహరి, అలై .కటుకం మల్లికార్జున్, క్లబ్ ప్రతినిధులు, అలై .చింతకింది ప్రదీప్, కటుకం రాజశేఖర్ ,మహిళా క్లబ్ సభ్యులు సురేఖ, కళ్యాణి దేవిశ్రీ, పాల్గొన్నారు.

# సన్నీ లియోన్ రోజా మధ్య వార్



**జయభేరి, తిరుపతి :**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్పై విమర్శలు చేస్తూ.. మంత్రి రోజా సన్నీలియోన్ ప్రస్తావన తీసుకు వచ్చింది. పవన్ మాటలు వింటూంటే.. సన్నీలియోన్ వేదాలు వల్లించినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ అంశం చర్చనీయాంశమయింది. స్వయంగా సినీ నటి అయిన రోజా.. మరో సినీ నటి అయిన సన్నీలియోన్ ను తప్పుగా అన్వయిస్తూ.. పవన్ కల్యాణ్ ను నిందించడం ఏమిటన్న చర్చ జరిగింది. ఈ అంశంపై సన్నీలోయిన్ కూడా స్పందించారని.. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. సన్నీలియోన్ పేరు మీద ఓ ట్వీట్ వైరల్ అవుతోంది. కానీ ఆ ట్వీట్ ను కాస్త నిశితంగా పరిశలిస్తే.. వెరిఫైడ్ ఖాతా కాదని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల డబ్బులు కట్టిన వారందరికీ వెరిఫైడ్ ఇస్తున్నారు. లేకపోతే లేదు. అయితే నిజంగానే ఆ ట్విట్టర్ ఖాతా సన్నీలియోన్ ది కాదు. ఆమె అధికారిక అకౌంట్ కి బ్లూటిక్ ఉంది. అందులో .. రోజా వ్యాఖ్యలపై ఎలాంటి రియాక్షన్ లేదు. సన్నీలియోన్ చాలా ప్రొఫెషనల్ అని.. ఇలాంటి రాజకీయ విమర్శలను ఆమె అసలు పట్టించుకోరని.. ఇలాంటివి ఆమె దృష్టికి కూడా లేదని సినీ వర్గాలు చెబుతున్నాయిజఅయితే పవన్ కల్యాణ్ ను విమర్శించినందు వల్ల జనసైనికులు పెద్ద ఎత్తున సన్నీలియోన్ పేరుతో కౌంటర్లు ఇస్తున్నారన్న ప్రచారమూ జరుగుతోంది. మరో వైపు రోజా తీరుపై జనసైనికులు పెద్ద ఎత్తున ట్వీట్లు పెడుతున్నారు. రోజా నటించిన పాత సినిమాల్లో పాటలను ప్రస్తావిస్తున్నారు. సినిమా రంగంలో చేసి.. పవన్ కల్యాణ్ను ఎలా ఎలా విమర్శిస్తారని అంటున్నారు. మొత్తానికి రోజా చేసిన వ్యాఖ్యలు మాత్రం జనసైనికులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తున్నాయి.



## కిషన్ రెడ్డికి లండన్లో సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం

**అట్టహాసంగా 'మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ యూకే విభాగం.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. తొమ్మిదేళ్లలో మోదీ సర్కారు చేసిన కార్యక్రమాలను వివరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**జయభేరి, లండన్ :**

న్యూయార్క్ పర్యటన ముగించుకుని లండన్ హీత్రో ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ యూకే విభాగం ఆధ్వర్యంలో విమానాశ్రయంలో సంప్రదాయ పద్ధతిలో స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఢోల్ వాద్యాలు, వేద మంత్రోచ్ఛారణ, హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గత 9 ఏళ్లలో నరేంద్రమోదీ సర్కారు చేపట్టిన కార్యక్రమాలను, ఈ సందర్భంగా భారతీయ సమాజంలో వచ్చిన మార్పులను వివరించారు. విదేశాల్లో ఉంటున్న భారతీయుల ఆకాంక్షలను పూర్తిచేయడం, విదేశాల్లో వారికి సరైన గౌరవం లభించేలా మోదీ సర్కారు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం పలువురు యువతీ యువకులు అడిగిన ప్రశ్నలకు కిషన్ రెడ్డి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా 'సంస్కృతి సెంటర్ ఫర్ కల్చరల్ ఎక్సెలెన్స్' విద్యార్థులైన యువత చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



# కోహ్లీ 500వ ఇంటర్నేషనల్ మ్యాచ్..
# అతడి కంటే ఇతర ఆటగాళ్లకే అదృష్టం!



వెస్టిండీస్‌తో రెండో టెస్టు మ్యాచ్ గురువారం 20న జరగనుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్ కోహ్లీకి ఇది 500వ మ్యాచ్. అయితే కోహ్లీ ఓ మైలురాయి దగ్గరకు వస్తే.. అది ఇతర ఆటగాళ్లకు కలిసి వస్తుంది. విరాట్ కోహ్లీ ఎప్పుడైతే ఒక పెద్ద మైలురాయిని తాకబోతున్నాడో, అది అతని కంటే ఇతరులకు ఎల్లప్పుడూ ఎక్కువ అదృష్టం. ఎందుకంటే.. కోహ్లీ ఓ రికార్డు సృష్టించబోతున్నాడంటే.. ఆ మ్యాచుల్లో ఇతర ఆటగాళ్లకే కలిసి వచ్చింది. ఇప్పుడు వెస్టిండీస్ తో జరిగే మ్యాచులో ఏం జరుగుతుందో చూడాలి. గతంలో చూసుకుంటే.... విరాట్ కోహ్లీ తన 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నప్పుడు బంగ్లాదేశ్‌పై 66 పరుగులు చేశాడు. అయితే అదే మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ 100వ సెంచరీ పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ తన 200వ మ్యాచ్ ఆడుతూ శ్రీలంకపై 49 పరుగులు చేశాడు. కానీ అదే మ్యాచ్‌లో రాయుడు తన తొలి సెంచరీని పూర్తి చేశాడు. అదేవిధంగా విరాట్ కోహ్లీ తన 300వ క్రికెట్ మ్యాచ్‌లో శ్రీలంకపై కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. అయితే ఆ మ్యాచ్‌లో ధోనీ, భువనేశ్వర్ కుమార్ ఎనిమిదో వికెట్‌కు వంద పరుగులు జోడించి జట్టును విజయతీరాలకు చేర్చారు. వెస్టిండీస్‌తో జరిగిన 400వ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. ఇదే మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ హ్యాట్రిక్ సాధించాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మవన్డే క్రికెట్‌లో ఎనిమిదోసారి 150 ప్లస్ పరుగులు సాధించాడు. కాబట్టి విరాట్ కోహ్లీ ఒక మైలురాయిని సాధించినప్పుడల్లా, అతని కంటే ఇతరులకు ప్రయోజనం ఉంటుంది. ఈసారి 500వ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడబోతున్న విరాట్ కోహ్లీ ఏదైనా రికార్డు సృష్టిస్తాడా? సాధారణంగా ఇతర ప్లేయర్లు ఏదైనా రికార్డ్ క్రియేట్ చేస్తారా అని ఫ్యాన్స్ ఉత్కంఠ ఎదురుచూస్తున్నారు. విరాట్ కోహ్లీ 499 మ్యాచ్‌లు ఆడి 25,461 పరుగులు చేశాడు. 53 పరుగుల సగటు ఉన్న విరాట్ కోహ్లీ 75 సెంచరీలు, 131 అర్ధ సెంచరీలు సాధించాడు. వెస్టిండీస్ తో తన 500వ మ్యాచులో కోహ్లీ సెంచరీ చేయాలని కోరుకుందాం.



## ముఖ్యమంత్రి కేసీఆర్ పై భద్రాచలం ఎమ్మెల్యే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :**

ముఖ్యమంత్రి కేసీఆర్ పై భద్రాచలం ఎమ్మెల్యే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోదావరి వరద భాదితులకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో సీఎంపై భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. గత ఏడాది జూలై 17న సీఎం కేసీఆర్ భద్రాచలంలో పర్యటించారు. గోదావరి వరద గండం నుంచి గట్టెక్కించేందుకు భద్రాచలం వద్ద రూ. వెయ్యి కోట్లతో కరకట్ట నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.లోతట్టు కాలనీలైన సుభాస్ నగర్ ముంపు బాధితులకు మరోచోట డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఏడాది గడిచినా సీఎం కేసీఅర్ మాట తప్పడంతో ఎమ్మెల్యే పోదెం వీరయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కడపజిల్లా నుంచి జనసేన తరపున పోటీలో డీఎల్ ?

**జయభేరి, కడప :**

కడప జిల్లానుంచి సినీయర్ నేత డిఎల్ రవీంద్రా రెడ్డి జన సేనతరుపున పోటీలో దిగనున్నట్లు సమాచారం. మైదుకూరు నియోజకవర్గం నుంచి అయన బరిలో దిగనున్నారు. పొత్తులో భాగంగా కడపజిల్లాలోని 4 నియోజకవర్గాల్లో జన సేన పోటీ చేయనుంది. మైదుకూరు, కోడూరు, బద్వేలు, రాజంపేట నియోజకవర్గాలు జన సేనకు కేటాయించినట్లు సమాచారం. డీఎల్ కు సీటు కేటాయింపు పై మైదుకూరు నియోజకవర్గంలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మైదుకూరు సీటును జన సేన డీఎల్ కు కేటాయించినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

## యూపీఏ పేరు 'పేట్రియాటిక్ డెమొక్రటిక్ అలయన్స్(పీడీఏ)'గా మార్పు ?

**జయభేరి, న్యూ ఢిల్లీ :**


మన దేశ రాజకీయాల్లో కూటములు ప్రధాన పాత్ర వహిస్తుంటాయి. ఇప్పటి వరకు చూసుకుంటే జాతీయంగా రెండు కూటములు మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి యూపీఏ అయితే మరొకటి ఎన్డీయే. యూపీఏ అంటే యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్ అని.. ఎన్డీయే అంటే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అని అంటారు. అయితే యూపీఏలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం వహిస్తున్నాయి. 2004లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో యూపీఏ కూటమి ఏర్పడింది. ఇందులో వామపక్ష పార్టీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం యూపీఏ పేరును మార్చాలని పలు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రస్తుతం యూపీఏలో చేరాలని భావిస్తున్నాయి. బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో యూపీఏ కూటమికి కొత్త పేరును ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంగళవారం బెంగళూరులో 20కి పైగా పార్టీలు పాల్గొనే మెగా ప్రతిపక్ష సమావేశంలో కొత్త పేరును నిర్ణయించే అవకాశం ఉందని ఆయా పార్టీల నేతలు చెప్తున్నారు. యూపీఏ పేరును 'పేట్రియాటిక్ డెమొక్రటిక్ అలయన్స్(పీడీఏ)' అని పేరు పెడతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బెంగళూరులో జరగనున్న రెండు రోజుల సమావేశాల్లో యూపీఏ పేరు మార్పుపై విస్తృతంగా చర్చించి పీడీఏ అని ఫైనల్ చేస్తారా, మరో పేరేదైనా పెడతారా అనేది వేచి చూడాలి. ప్రస్తుతం యూపీఏ కూటమి తరపున లోక్సభ నాయకుడిగా కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి వ్యవహరిస్తుండగా.. రాజ్యసభ నాయకుడిగా మల్లికార్జున ఖర్గే ఉన్నారు. మరోవైపు రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విపక్షాలను ఏకం చేసే దిశగా అవసరమైన వ్యూహాలను ఈ సమావేశాల్లో ఖరారు చేయనున్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**జయభేరి, జగిత్యాల:**

పెన్షనర్స్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలో టీ ఎన్జీవో సంఘ సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20 న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి రాష్ట్ర అసోసియేషన్ కు ,ప్రభుత్వం కు ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఆ తీర్మానాలను సభ్యులకు వివరించారు. ప్రతి నెల మొదటి తేదీననే అన్ని జిల్లాల పెన్షన్లు చెల్లించాలని, .అన్ని కార్పొరేట్ , ప్రైవేటు హాస్పిటల్స్ లలో నగదు రహిత చికిత్స (ఈ.హెచ్.ఎస్.) వైద్యం అమలు చేయాలి. గరిష్ట పరిమితి ఎత్తివేయాలని, 1 జులై 2023 నుండి వర్తించునట్లు కొత్త పి.ఆర్.సి. నియమించి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని, బకాయివున్న 2 కరువు భత్య వాయిదాలను వెంటనే ప్రకటించి ఏక మొత్తంలో చెల్లించాలని, ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి, నిష్ణాతులైన డాక్టర్లను, శాశ్వత సిబ్బందిని నియమించి, ఉచిత టెస్టులు చేసి, సరిపడ మందులు ఉచితంగా యివ్వాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగులో యున్న మెడికల్ రీ ఎంబర్స్ మెంట్ , పి.ఆర్.సి. వాయిదాలు, ఇతర ఏరియర్స్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత పి.ఆర్.సి.రికమండ్ చేసిన 20 సంవత్సరాల సర్వీసుకు ఫుల్ పెన్షన్ చెల్లించాలని, ,ఆంధ్రప్రదేశ్ లో యిచ్చిన మాదిరిగా తెలంగాణా లో కూడా బస్సు ఛార్జీలలో సీనియర్ సిటిజెన్లకు రాయితీ యివ్వాలని, ఎయిడెడ్ ఉద్యోగులకు, గ్రంథాలయ సిబ్బందికి,దేవాలయ, అటానమస్ బాడి సిబ్బందికి, మార్కెటింగ్ సిబ్బందికి మెడికల్ రీ ఎంబర్స్ మెంట్ సౌకర్యం, ఈ.హెచ్.ఎస్.ను అమలు చేయాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసి ఐ.ఏ.ఎస్.. స్థాయి అధికారిని డైరెక్టర్ గా నియమించి పెన్షనర్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,రగుపతి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్,ఎం.డి.యాకూబ్,మహిళా కార్యదర్శి బి.కరుణ,సంయుక్త కార్యదర్శులు .సత్యనారాయణ, విఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు .ఆశోక్ రావు, విద్యాసాగర్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు ఉప్పు గళ్ళ మురళీదర్,వేణు గోపాల్ రావు,మనోహర్ రావు, ప్రసాద్,వివిధ యూనిట్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియాకు బ్యాడ్‌న్యూస్..
# ఆసియా కప్‌కు ఆ స్టార్ ప్లేయర్ దూరం



ఆసియా కప్ లో ఆడతాడనుకున్న కేఎల్ రాహుల్ ఇప్పుడీ టోర్నీకి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఐపీఎల్ సందర్భంగా గాయపడిన రాహుల్.. తర్వాత సర్జరీ కూడా చేయించుకున్నాడు. కొన్నాళ్లుగా ఆ గాయం నుంచి కోలుకొని పూర్తి ఫిట్‌నెస్ సాధించడంపై దృష్టి సారించాడు. అయితే క్రిక్‌బజ్ లో వచ్చిన రిపోర్టు ప్రకారం.. రాహుల్ ఆసియా కప్ కు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా ఐపీఎల్లో బరిలోకి దిగిన రాహుల్.. తొడ గాయానికి గురయ్యాడు. ఈ గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో మిగతా మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఆ తర్వాత అతనికి సర్జరీ జరిగింది. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడెమీలో రీహ్యాబిలిటేషన్ లో ఉన్నాడు. ఆసియా కప్ సమయానికి అతడు పూర్తిగా కోలుకుంటాడని భావించారు. అయితే తాజాగా వస్తున్న వార్తల ప్రకారం అతని కమ్‌బ్యాక్ మరింత ఆలస్యం కానుంది. కొన్నాళ్లుగా ఫిట్‌నెస్ కోసం శ్రమిస్తున్నా.. ఇప్పటి వరకూ అతడు బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టలేదు. దీంతో ఆసియా కప్‌కు అతడు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది తెలియడం లేదు.

టోర్నీ ప్రారంభానికి ముందే అతనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ అతడు ఆసియా కప్ లో ఆడలేకపోతే దాని ప్రభావం వరల్డ్ కప్ పై కూడా ఉండే అవకాశం ఉంది. ఆ మెగా టోర్నీలో ఆడాలనుకుంటున్న ప్లేయర్స్‌కు ఆసియా కప్ లో తమను తాము నిరూపించుకునేందుకు మంచి అవకాశం దక్కనుంది. రాహుల్ అది కోల్పోతే వరల్డ్ కప్ సమయానికి తిరిగి జట్టులోకి రావడం అంత సులువు కాదు. ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ లాంటి ప్లేయర్స్ రాహుల్ కు గట్టి పోటీ ఇవ్వనున్నారు. రాహుల్ ఫిట్‌నెస్ పై సందేహాలు ఉన్నా.. పేస్ బౌలర్ బుమ్రా విషయంలో మాత్రం టీమిండియాకు కాస్త పాజిటివ్ వార్తలు వస్తున్నాయి. గాయం కారణంగా గతేడాది సెప్టెంబర్ నుంచి టీమ్ కు దూరంగా ఉన్న అతడు.. ప్రస్తుతం బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అతడు తిరిగి వస్తే టీమ్ పేస్ బౌలింగ్ మరింత బలపడుతుంది. అటు గాయం నుంచి కోలుకుంటున్న మరో బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా ఆసియా కప్ సమయానికి జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# క్రికెట్ స్టేడియాలు ఇలా కూడా ఉంటాయా..
# చైనా తీరుపై ఫ్యాన్స్ షాక్



క్రికెట్ స్టేడియాలు ఇలా కూడా ఉంటాయా అంటూ చైనా తీరుపై ఫ్యాన్స్ షాక్ కు గురవుతున్నాయి. ఆసియా గేమ్స్ 2023 కోసం ఆ దేశం క్రికెట్ కోసం కేటాయించిన స్టేడియాల షేప్ పూర్తి భిన్నంగా ఉంది. పైన ఫొటోలో ఉన్న క్రికెట్ స్టేడియం చూశారు కదా. ఇది చైనాలో ఏషియన్ గేమ్స్ 2023లో క్రికెట్ కోసం ఉపయోగించే స్టేడియం. సాధారణంగా ఇన్నాళ్లూ మనం క్రికెట్ గ్రౌండ్ అంటే రౌండ్ గా లేదంటా అక్కడక్కడా కాస్త స్క్వేర్ షేప్ లో ఉండటం చూశాం. కానీ చైనాలోని ఈ స్టేడియం మాత్రం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రికెట్ స్టేడియాలు ఇలా కూడా ఉంటాయా అంటూ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఈసారి ఏషియన్ గేమ్స్ చైనాలోని హాంగ్జౌలో జరుగుతున్నాయి. అక్కడ చుట్టూ పచ్చని చెట్ల మధ్య ఈ స్టేడియం ఆకట్టుకునేలా ఉంది. దీని షేపు మాత్రం వింతగా ఉన్నా.. ఇక్కడి అత్యాధునిక సౌకర్యాలు మాత్రం ప్రేక్షకులకు ఓ కొత్త క్రికెట్ మ్యాచ్ అనుభవాన్ని అందించనున్నాయి. హాంగ్జౌలోని ఈ క్రికెట్ స్టేడియంలో 12 వేల మంది కూర్చొని మ్యాచ్ చూడొచ్చు. దీని అద్భుతమైన డిజైన్, చుట్టూ పచ్చదనం, అత్యాధునిక సౌకర్యాలు ఫ్యాన్స్ ను ఆకర్షిస్తున్నాయి. పైగా బౌండరీలు కూడా దగ్గరగా ఉండటంతో ఆసియా గేమ్స్ లో భారీ స్కోర్లు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. చైనాలోని అతి పెద్ద క్రికెట్ స్టేడియం ఇదే కావడం విశేషం. ఆసియాలోని క్రికెట్ జెయింట్స్ అన్నీ ఈ గేమ్స్ లో తలపడనున్నాయి. ఇండియా నుంచి వెళ్లే జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్ గా ఉండనున్నాడు. ఈ గేమ్స్ కోసం బీసీసీఐ ఓ యంగ్ టీమ్ ను పంపనుంది. ఐదేళ్ల తర్వాత ఏషియన్ గేమ్స్ లోకి క్రికెట్ తిరిగి వస్తుండటంతో ఫ్యాన్స్ అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2010 ఆసియా గేమ్స్ లో తొలిసారి క్రికెట్ ఎంట్రీ ఇచ్చింది.

అయితే 2018లో జకార్తాలో జరిగిన గేమ్స్ నుంచి క్రికెట్ ను తొలగించారు. 2010, 2014లలో టీ20 ఫార్మాట్ లో క్రికెట్ గేమ్స్ నిర్వహించారు. చివరిసారి ఆసియా గేమ్స్ జరిగినప్పుడు ఇండియా జట్టును పంపలేదు. ఈసారి రుతురాజ్ కెప్టెన్సీలో యంగ్ టీమ్ ను పంపిస్తోంది. ఈసారి ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావడమే తన లక్ష్యమని రుతురాజ్ అన్నాడు. గతంలో బంగ్లాదేశ్, శ్రీలంకలు గోల్డ్ మెడల్స్ గెలిచాయి. వుమెన్స్ కేటగిరీలో రెండుసార్లూ పాకిస్థాన్ ఖాతాలోకే మెడల్స్ వెళ్లాయి.

నానాటికీ జనాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది జవాన్ మూవీ. జవాన్ నుంచి నెక్స్ట్ ఎలాంటి అప్‌డేట్ వస్తుందా? అని ఆత్రుతతో ఎదురుచూస్తున్న అభిమానుల మనసు తెలుసుకున్న మేకర్స్ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. చూడగానే స్టన్నింగ్‌గా, యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో మెప్పిస్తున్నారు నయనతార. జవాన్ హీరోయిన్ నయనతార లుక్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. ప్రివ్యూలో ఆమె లుక్ చూసిన వాళ్లు సినిమాలో మరో రేంజ్‌లో ఉండి తీరుతుందని ఫిక్స్ అయ్యారు. ఈ పోస్టర్ వారి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా డిజైన్ అయింది. షారుఖ్ ఇచ్చిన ట్రీట్ సూపర్‌డూపర్ అంటున్నారు ఫ్యాన్స్. సౌత్ ఇండియాలో తలైవిగా, లేడీ సూపర్‌స్టార్‌గా మెప్పించిన నయనతారకు బాలీవుడ్‌లో ఇది తొలి సినిమా. ప్రప్రథమంగా ఆమె ఉత్తరాదిన చేస్తున్న సినిమా కోసం అక్కడివారు కూడా ఎదురుచూస్తున్నారు. మొట్టమొదటి సారి వెండితెరమీద కలిసి నటిస్తున్నారు షారుఖ్ ఖాన్, నయనతార. వారిద్దరి మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీని చూడటానికి వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు మూవీగోయర్స్. జవాన్ ప్రివ్యూలో నయనతారను చూసిన వారు వావ్ అంటున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఆమె పాత్ర డిజైన్ అయిన తీరుకు ఫిదా అవుతున్నారు. పోస్టర్‌ని చూస్తుంటే నెక్స్ట్ లెవల్ మూవీ రెడీ అవుతోందనే విషయం స్పష్టమవుతోంది. నయనతార ఈ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. ఆమె కేరక్టర్ సినిమాలో అత్యద్భుతంగా హైలైట్ అవుతుందనే విషయంలో అసలు అనుమానాలేం అక్కర్లేదు. ఇలాంటి ఇంట్రస్టింగ్ విషయాలను వెల్లడిస్తూ ఆడియన్స్‌లో ఎప్పటికప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నారు మేకర్స్. నెక్స్ట్ అప్‌డేట్ ఏం ఇస్తారా? అంటూ ప్రేక్షకులు వెయిట్ చేసేలా క్యూరియాసిటీ స్ట్రాంగ్‌గా క్రియేట్ అయింది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ రూపొందిస్తున్న సినిమా జవాన్. అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. గౌరీఖాన్ నిర్మాత. గౌరవ్‌వర్మ సహ నిర్మాత. జవాన్ మూవీని ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది సెప్టెంబర్ 7న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ్‌లో విడుదల కానుంది జవాన్.







## దిల్ రాజ్ చేతుల మీదుగా 'నాతో నేను' ట్రైలర్ లాంచ్

సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజపుత్ ప్రధాన పాత్రధారులుగా శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్ట్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు శ్రోతలను అలరిస్తున్నారు. ఈ నెల 21న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ''నాతో నేను' ట్రైలర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. ట్రైలర్‌లో ట్రయాంగిల్ ఎమోషన్స్ చూపించారు. చాలా బావుంది. సాయికుమార్ నటన గురించి అందరికీ తెలిసిందే. ఆయనతోపాటు ఆర్టిస్టులు అద్భుతంగా నటించారు. టీమ్‌కి ఆల్ ద బెస్ట్'' అని అన్నారు. శాంతికుమార్ మాట్లాడుతూ ''జబర్దస్త్ కమెడీయన్‌గా ప్రేక్షకులు నన్ను ఆదరించారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేసి దర్శకుడిగా తొలి ప్రయత్నం చేశాను. కథ, మాటలు, పాటలు నేనే రాసుకుని చక్కని నిర్మాతల సహకారంతో ఈ సినిమా పూర్తి చేశాం. ప్రేమ, భావోద్వేగం అన్ని ఉన్న చిత్రమిది' అని అన్నారు. ''నాతో నేను' చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొంది. ఇటీవల విడుదల చేసిన పాటలు అన్నింటికి చక్కని స్పందన వచ్చింది. ఈ నెల 21 ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నాం'' అని నిర్మాత ప్రశాంత్ టంగుటూరి తెలిపారు. నటీనటులు:. సమీర్, సి.వి.ఎల్ నరసింహారావు, గౌతమ్ రాజు ఎమ్మెస్ చౌదరి, భద్రం, సుమన్ శెట్టి తదితరులు.

## పవర్ స్టార్ ని ఇమిటేట్ చేసిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి ఇదివరకే తన మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్' లోని ఒక పాట చిత్రీకరణ నుంచి వీడియోను లీక్ చేశారు. ప్రధాన తారాగణంతో కూడిన జామ్ జామ్ జజ్జనక అనే పాట ఇటీవల విడుదలై అద్భుతమైన స్పందనను అందుకుంది. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా చిరంజీవి మరో వీడియో లీక్ చేశారు. ఈ వీడియో అభిమానులు, ప్రేక్షకులకు బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు చిరంజీవి. ''మా కళ్యాణ్ బాబు తన సినిమాల్లో అప్పుడప్పుడూ నా ప్రస్తావన తీసుకురావడం, నా పాటలకి స్టెప్పులేయడం, నా డైలాగులను ఇమిటేట్ చేసి మిమ్మల్ని ఎంతగానో ఎంటర్ టైనర్ చేస్తుంటారు. అదే విధంగా నేను మిమ్మల్ని ఎంటర్ టైన్ చేయడానికి 'భోళాశంకర్'లో తన పాట, మేనరిజమ్స్ ని ఇమిటేట్ చేయడం జరిగింది'' అని చెప్పిన మెగాస్టార్.. 'ఖుషి' సినిమాలో యే మేరా జహా పాట లో పవన్ కళ్యాణ్ డ్యాన్స్ ని అనుకరిస్తున్న చిన్న గ్లింప్స్ ని పంచుకున్నారు. ఈ వీడియోలో యాంకర్ రష్మీ గౌతమ్ కూడా కనిపించారు.అనిల్ సుంకర యొక్క ఎకే ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, కీర్తి సురేష్ , సుశాంత్ ఇతర ప్రధాన తారాగణం. డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## ఘనంగా విజయ్ ఆంటోని 'హత్య' ప్రీ రిలీజ్ వేడుక



యంగ్ హీరోలు అడివి శేష్, సందీప్ కిషన్ అతిథులుగా కోలీవుడ్ హీరో విజయ్ అంటోని నటిస్తున్న కొత్త సినిమా 'హత్య' ప్రీ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో దర్శకుడు బాలాజీ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని డిటెక్టివ్ పాత్రలో కనిపించనున్నారు. రితికా సింగ్, మీనాక్షి చౌదరిలు హీరోయిన్లుగా నటించారు. లోటస్ పిక్చర్స్, ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్స్ పై కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్ బి, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌వీఎస్ అశోక్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 21న గ్లోబల్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్ ద్వారా తెలుగులో విడుదలవుతోంది. ప్రీ రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు బాలాజీ కుమార్ మాట్లాడుతూ మా కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన సందీప్ కిషన్, అడివి శేష్ కు థాంక్స్. విజయ్ ఆంటోనీకి తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉంది. ప్రతిసారీ కొత్త కంటెంట్ తో మీ ముందుకు వస్తుంటారు. ఈ సినిమా కూడా అలాగే విభిన్నంగా ఉంటుంది. 1923లో జరిగిన ఓ ఘటన ఆధారంగా హత్య చిత్రాన్ని రూపొందించాను. మా కంటే థియేటర్ లో సినిమానే మాట్లాడితే బాగుంటుంది. ఒక మంచి థ్రిల్లర్ మూవీగా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. సంగీత దర్శకుడు గిరీష్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ హత్య సినిమాకు పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. గతంలో రెండు మూడు సార్లు హైదరాబాద్ వచ్చాను. మీరు సినిమాను ఎంత లవ్ చేస్తారో తెలుసు. హత్య సినిమా కోసం డిఫరెంట్ మ్యూజిక్ ట్రై చేశాం. థ్రిల్లర్ కాబట్టి మ్యూజిక్ ప్యాట్రన్ లో వేరియేషన్ తీసుకొచ్చాం. యూరప్ లో ఫేమస్ అయిన ఓఫ్రా స్టైల్ లో ఓ పాట చేశాం. అలాగే మంచి లిరిక్స్ కుదిరాయి. అన్నారు. నిర్మాత జి. ధనుంజయన్ మాట్లాడుతూ హత్య సినిమాను విడుదల చేస్తున్న గ్లోబస్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్స్ కు థాంక్స్. ఒక యూనిక్ థ్రిల్లర్ మూవీ అనుభూతిని మా సినిమా కలిగిస్తుంది. అయితే సినిమా చూసిన వారు స్పాయిలర్స్ ద్వారా కథలో విలన్ ఎవరు అనేది దయచేసి రివీల్ చేయకండి. ఆ ట్విస్ట్ ను థియేటర్ లోనే చూస్తే బాగుంటుంది. విజయ్ ఆంటోనీ గారితో పాటు మీనాక్షి చౌదరి ఈ సినిమాకు ఓ ఫిల్లర్ గా నిలబడింది. ఆమె ఈ సినిమాకు బాగా ప్రమోషన్ చేసింది. చెప్పారు. నటుడు సిద్ధార్థ్ శంకర్ మాట్లాడుతూ ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన విజయ్ గారికి థ్యాంక్స్. దర్శకుడు బాలాజీ గారిని అన్నయ్య అని పిలుస్తుంటాను. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. హత్య ఓ డిఫరెంట్ థ్రిల్లర్ గా ఆకట్టుకుంటుంది. అని చెప్పారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ నేను చేసిన ఫస్ట్ ఫిల్మ్ ఇది. ఈ క్యారెక్టర్ లో నటిస్తున్నప్పుడు నన్ను నేను మర్చిపోయి లైలాగా మారాను. ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేశాం. గుంటూరు కారం ఫస్ట్ డే షూట్ ఎక్స్‌పిరియన్స్ మర్చిపోలేను. అని చెప్పింది. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ విజయ్ ఆంటోనీ గారు సెలెక్ట్ చేసుకునే సబ్జెక్ట్స్ చాలా బాగుంటాయి. డిఫరెంట్ స్టోరీస్ ను సాధారణ ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిస్తుంటారు. ఆయన మంచి మ్యూజిక్ డైరెక్టర్ కూడా. విజయ్ గారి పాటలకు నేను అభిమానిని. దర్శకుడు బాలాజీ నాకు బాగా పరిచయం. హత్య ట్రైలర్ చూస్తుంటే సినిమాకు ఒక లాంగ్వేజ్ ఉంటుందని బాలాజీ గారు చేసి చూపించారు. నిర్మాత బి ధనుంజయ్ గారు బై లింగ్వల్ ఫిల్మ్స్ చేసి తెలుగు మాట్లాడటం నేర్చుకున్నారు. మీనాక్షి అడుగు పెట్టిన ప్రతిచోటా సక్సెస్ అందుకుంటోంది. హత్య టీమ్ కు బెస్ట్ విశెస్ చెబుతున్నా. అన్నారు. హీరో అడివి శేష్ మాట్లాడుతూ విజయ్ గారి బిచ్చగాడు 2 ఫంక్షన్ కు గెస్ట్ గా వచ్చాను. ఆ సినిమా సక్సెస్ అయ్యింది. ఇప్పుడు హత్య సినిమాకు అతిథిగా రమ్మన్నారు. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే తెలుగు సినిమా, తమిళ సినిమాలా లేదు ఇంటర్నేషనల్ ఫిల్మ్ లా ఉంది. దర్శకుడు బాలాజీ గారు ..మీ నెక్ట్ సినిమాలో హీరోను సెలెక్ట్ చేసుకునే ముందు నా గురించి ఆలోచించండి. ఇక్కడున్న సందీప్, మీనాక్షి, విజయ్ ఆంటోనీ, నేను మేమంతా స్వతహాగా ఎదిగిన వాళ్లం. ఈ సినిమా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వింటే హాలీవుడ్ డిటెక్టివ్ మూవీస్ గుర్తొస్తాయి. గిరీష్ అంత మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాను సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

## విక్టరీ హార్ట్ ఆఫ్ సైంధవ్

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ చిత్రంలో 'సైంధవ్'గా తన ఫెరోషియస్ షేడ్స్ ఇప్పటివరకు చూశాము. ఇప్పుడు అతని లోతైన భావోద్వేగాన్ని పరిచయం చేశారు. బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్ అని రివీల్ చేశారు మేకర్స్. పోస్టర్ లో పాప వెంకటేష్ ను కౌగిలించుకోవడం చూడవచ్చు. పోస్టర్ లో వెంకటేష్ గాయాలతో కనిపిస్తున్నారు. సినిమాలో సారా పాత్ర పేరు గాయత్రి.'HIT' ఫ్రాంచైజ్ తో వరుసవిజయాలు అందించిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైంధవ్ హై-ఆక్టేన్ యాక్షన్ గా రూపొందుతోంది. ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సారా పాత్ర హార్ట్ అఫ్ సైంధవ్.ఈ చిత్రంతో బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖ్ వికాస్ మాలిక్ క్యారెక్టర్ లో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞ పాత్రలో కథానాయికగా నటిస్తుండగా, డాక్టర్ రేణుగా రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఎస్ మణికందన్ కెమెరామెన్ గా, గ్యారీ బిహెచ్ ఎడిటర్ గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత.పాన్ ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెర్మియా, సారా



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com